/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
09-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 220
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : దశమి సా.07.18 వరకు, నక్షత్రం: ఆరుద్ర, మ:02.26 వరకు, వర్జ్యం: ఉ.03.46-05.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.41 వరకు



## అంతరిక్షంలోకి మనుషులే తరువాయి..

2

మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతోన్న ఇస్రో



## జీ20 లక్ష్యాలు ప్రపంచ వ్యాప్తం చేస్తం

జీ20 సమ్మిట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది

ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 :** జీ20 సమిట్ లక్ష్యాలను ప్రపంచం నలు మూలలకు విస్తరింపజేస్తామని, ఏ చిన్న అవకాశాన్ని వదులకోమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీ20కి ఇండియా అధ్యక్షత వహించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. దేశాల మధ్య ఉన్న విభేదాలు, అడ్డంకులు తొలిగిపోవడానికి, ప్రపంచానికి కొత్త ఎనర్జీ ఇవ్వడానికి జీ20 వేదిక

..మిగతా 2లో



## ఖర్గేకు అందని రాష్ట్రపతి విందు ఆహ్వానం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** రాష్ట్రపతి శనివారం ఆతిథ్యమిస్తున్న జి20 విందు సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఆహ్వానం అందలేదు. ఈ విషయాన్ని ఆయన పార్టీ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డి దేవెగౌడలకు ఆహ్వానం అందినట్లు తెలిసింది. ఈ విందు

..మిగతా 2లో



## ఇండియా కూటమితో ప్రభుత్వంలో భయం

అందుకే పేరు మార్పు వ్యవహారం

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

**లండన్, సెప్టెంబర్ 8 :** ఇండియాభారత్ పేరు మార్పు వివాదంపై మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు రాహుల్ గాంధీ గుప్పించారు. యూరప్ పర్యటనలో బిజీగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విపక్ష ఇండియా కూటమిని చూసి పాలక బీజేపీకి వణుకు మొదలైందని, అందుకే దృష్టి మళ్లించే ఎత్తుగడలకు పాల్పడుతున్నారని

..మిగతా 2లో

### మంచిమాట

బాధ్యతలు
తీరిపోయాక జ్ఞానం
సంపాదించుకుందాం
అనుకున్నాడట ఇంకొకడు
మొదటి వాడు ఎప్పటికీ స్నానం
చేయలేదు రెండో వాడికి
ఎప్పటికి జ్ఞానం రాలేదు.

శుభోదయం

- ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం రంగం సిద్ధం
- మొదటి దశలో నగరంలో 11,700 ఇళ్లు ఇచ్చాం
- రెండో దశలో 13,300 ఇళ్లు సిద్ధం
- కంప్యూటర్ ఆధారిత డ్రా తీసి లబ్దిదారుల ఎంపిక
- అర్హులైన పేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- అవకతవకలు జరిగితే అధికారులదే బాధ్యత
- 58, 59 జీవోల ద్వారా కూడా పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం
- హైదరాబాద్‌లో త్వరలో గృహలక్ష్మి పథకం ప్రారంభం..
- మంత్రి కేటీఆర్ ప్రకటన



21న రెండో విడత

# డబుల్ ఇళ్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):**

రెండో విడతలో హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈనెల 21న రెండో దశలో దాదాపు మరో 13,300 ఇళ్లను పేదలకు అందించనున్నట్టు పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ప్రమేయం ఏమాత్రం లేదని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో డబుల్బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంపై సచివాలయంలో మంత్రులు తలసాని, సబిత, మహమూద్ అలీ, మల్లారెడ్డి, నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. లబ్దిదారులను ఎంపిక చేసే పూర్తి బాధ్యతను ప్రభుత్వం అధికారులకే అప్పగించిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి వివరాలతో కంప్యూటర్ ఆధారిత డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అత్యంత పారదర్శకంగా అర్హులైన పేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల మొదటి దశలో నగరంలో 11,700 ఇళ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించినట్లు చెప్పారు. ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మీడియా ముందు నిర్వహిస్తున్నామని, అవకతవకలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదేనన్నారు. తప్పు చేసిన అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తీసి వేసే స్థాయిలో కఠిన

..మిగతా 11లో

## జిల్లాకో మెడికల్ కాలేజీల ఘనత తెలంగాణదే

ఏకకాలంలో 9 జిల్లాల్లో మెడికల్ కాలేజీల ప్రారంభం

- కాంగ్రెస్ జమానాలో దక్కింది రెండు కాలేజీలే
- బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది శూన్యం
- డాక్టర్ల ఉత్పత్తిలోనూ అగ్ర స్థానంలో రాష్ట్రం
- మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి కేటీఆర్

వివరాలు.. 11లో

## నేడు జీ-20 సదస్సు..

భద్రత గుప్పిట్లో ఢిల్లీ నగరం

వాహనాల రాకపోకలపై నిషేధం

రెండ్రోజుల సదస్సుకు భారీ భద్రత

ఢిల్లీ చేరుకున్న రుషి సునాక్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 :** నేడు రేపు ఢిల్లీ వేదికగా జి20 సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే వివిధ దేశాధినేతలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇంగ్లండ్ ప్రధాని రుషి సునాక్ రాజధానికి చేరుకున్నారు. వీరికి ఘనంగా స్వాగతం పలికారు. జి20 సదస్సు నేపథ్యంలో భద్రత కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా భద్రత విషయంలో చాలా జాగ్రత్తలు వహిస్తోంది. ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు, ప్రతినిధులు వస్తుండడం వల్ల సెక్యూరిటీలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్య లు చేపడుతోంది. సమావేశాలు జరిగే వేదిక సమీపంలో సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తోంది. ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. దాదాపు నాలుగు రోజుల పాటు నిఘా నీడలోనే ఉండనుంది. గూడ్స్ వెహికిల్స్ తిరగకుండా ఆంక్షలు విధించారు పోలీసులు. ట్యాక్సీలు, ఆటోలకూ ఈ ఆంక్షలు వర్తిస్తాయి. ఇప్పటికే ఢిల్లీ ప్రభుత్వం ఓ గెజిట్ విడుదల చేసింది. మొత్తం నగరాన్ని రక్షిత జోన్‌గా ప్రకటించింది. కేవలం అధికారిక వాహనాలకు మాత్రమే అనుమతినివ్వనుంది. హౌజ్ కీపింగ్, క్యాటరింగ్, వేస్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్స్‌కి సంబంధించిన వెహికిల్స్‌కి ఈ ఆంక్షల నుంచి మినహాయింపునిచ్చింది. ఫుడ్ డెలివరీ సర్వీసెస్‌తో పాటు, మార్కెట్‌లను పూర్తి స్థాయిలో రెండు రోజుల పాటు మూసివేయ నున్నారు. ఈ కంట్రోల్డ్ జోన్‌లోకి ఫ్లిప్‌కార్ట్,అమెజాన్‌తో పాటు స్విగ్గీ, జొమాటోలకూ అనుమతి లేదు. మెక్సికన్, యూరోపియన్ యూనియన్

..మిగతా 2లో

## ఐదో ఏట గవర్నర్ తమిళసై

తెలంగాణ గవర్నర్‌గా నాలుగేళ్లు పూర్తి


రాజ్‌భవన్, ప్రగతి భవన్‌కు దూరం లేదని వ్యాఖ్య

బిల్లుల ఆమోదంలో రాజకీయం లేదని వెల్లడి

కేసీఆర్ పవర్‌ఫుల్ లీడర్..

సర్కార్‌తో కొట్లాడే ఉద్దేశం లేదు..

దేనికి భయపడను : గవర్నర్ తమిళిసై



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణ గవర్నర్‌గా తమిళసై నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదో ఏట అడుగుపెట్టారు. తెలంగాణ ప్రజలతో తన బంధం పెరిగిందని ఈ సందర్భంగా అన్నారు. అలాగే రాజ్‌భవన్‌కు ప్రగతి భవన్‌కు మధ్య దూరం లేదని కూడా వ్యాఖ్యానించారు. బిల్లుల ఆమోదంలో కూడా ఎలాంటి రాజకీయాలు చేయలేదన్నారు. న్యాయపరంగా ఆలోచించిన నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. ఈ క్రమంలో గవర్నర్ తమిళిసై, కేసీఆర్ ప్రభుత్వం మధ్య బంధం మరికాస్త గట్టిపడినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాజ్‌భవన్‌లో సీఎం కేసీఆర్‌పై వర్నర్ చేసిన పొగడ్తలే ఇందుకు నిదర్శంగా నిలిచాయి. ఇటీవల నూతన సచివాలయంలో గవర్నర్‌కు సీఎం కేసీఆర్ సాదరస్వాగతం పలికిన విషయం తెలిసిందే. నాలుగేళ్లు పూర్తి చేసుకొని ఐదవ ఏటా అడుగుపెడుతున్న

..మిగతా 2లో



## తెలంగాణపై బీజేపీ ఫోకస్

ఎన్నికల కమిటీలను నియమించే ప్రక్రియను వేగవంతం

జవదేకర్, సునీల్ బన్సాల్, కిషన్ రెడ్డి ప్రత్యేక భేటీ

డీకే అరుణను ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** తెలంగాణపై బీజేపీ ఫోకస్‌ను క్రమంగా పెంచుతోంది. ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే తెలంగాణ బీజేపీ ఎన్నికల కమిటీలను నియమించే ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జ్ ప్రకాశ్ జవదేకర్, సునీల్ బన్సాల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికలకు సంబంధించి 22 కమిటీలను వేయాలని నిర్ణయించారు. అందులో కీలకమైన

..మిగతా 2లో




## బహిరంగసభలోనే కాంగ్రెస్ కండువా కప్పుకునే అవకాశం

### సోనియాగాంధీ సమక్షంలో పార్టీలో చేరే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** హైదరాబాద్‌లో ఈ నెల 17న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా బీఆర్‌ఎస్‌కి చెందిన ఓ ఎమ్మెల్యే, మరో మాజీ మంత్రి సహా పలువురిని బహిరంగ సభ వేదికగా పార్టీలో చేర్చుకోనున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో పర్యటించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో చర్చించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌ల చేరిక ఖరారైనట్లు సమాచారం. మైనంపల్లితో మొదట పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చించారు. ఆ తర్వాత కేసీ

..మిగతా 2లో




# హోంగార్డ్ రవీందర్ కన్నుమూత

- మృత్యువుతో పోరాడి ఓడిన హోంగార్డ్
- అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- హోంగార్డులు ఆందోళనకు దిగకుండా పోలీసులు చర్చలు
- హోంగార్డు మృతి నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు



## నా భర్త రవీందర్‌ను హత్య చేశారు

- నా భర్తపై వాళ్లిద్దరూ పెట్రోల్ పోసి తగులబెట్టారు
- ఇప్పటి వరకూ వాళ్లిద్దరినీ ఎందుకు అరెస్ట్ చేయలేదు: హోంగార్డు భార్య

వివరాలు.. 11లో

## బీఆర్ఎస్, బీజేపీలు రెండూ ఒక్కటే

పరస్పరం అవగాహనతోనే ఉన్నారు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** బిజెపి, బీఆర్‌ఎస్ రెండూ ఒకే తాను ముక్కలని, వారి ఆలోచనలు, పనులు ఒక్కటే అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రెండు పార్టీలో పరస్పర అవగాహనతో ఉంటూనే ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్‌తో కొట్లాడే వారికి ఆర్మూర్‌లో బీజేపీ పదవులు ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందని, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు పరస్పరం సహకరించుకుంటున్నాయన్నారు. బీఆర్‌ఎస్‌తో కొట్లాడే వారికి ఆర్మూర్‌లో బీజేపీ పదవులు ఇవ్వలేదని అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ కేసీఆర్ దోపీడీని బలపరుస్తోందని

..మిగతా 2లో

## అంతరిక్షంలోకి మనుషులే తరువాయి..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : వరుస విజయాలతో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న ఇస్రో మరో భారీ ప్రాజెక్టును వేగవంతం చేసింది. చంద్రయాన్, మంగళ్యాన్, ఆదిత్యాయన్.. నెక్స్ట్ గగన్ యాన్.. భారత్ చేస్తున్న తొలిమ్యాన్ మిషన్ పనులను స్పీడప్ చేసింది ఇ స్రో.. అందుకు సంబంధించిన కీలక ప్రయోగం త్వరలో జరపనుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గగన్‌యాన్ వన్ ప్రయోగాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చంద్రయాన్, మంగళ్యాన్, ఆదిత్యాయాన్ అంతకు మించిన ఎఫర్ట్ తో ఇస్రో చేస్తున్న ప్రయోగం గగన్ యాన్. భారత్ చేస్తున్న తొలి మ్యాన్ మిషన్ కావడంతో ఇస్రో ఏమాత్రం అశ్రద్ధ చూపడం లేదు. అసలు ప్రయోగానికి ముందుగా జరిగే ప్రయోగాత్మక ప్రయోగాలను ఒకటికి రెండు సార్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల విశాఖపట్నం, గుజరాత్, తమిళనాడులో కీలకమైన ప్రయోగాలను గగన్ యాన్ కోసం ముందస్తు పరీక్షలను చేపట్టారు. బెంగళూరు నుంచి గగన్ యాన్ ప్రయోగానికి సంబంధించి క్రూ మాడ్యూల్‌ను శ్రీహరికోటకు తరలిస్తున్నారు. అయితే ఏడాదిలో రోదసిలోకి వ్యోమగాములను పంపించి తిరిగి సురక్షితంగా భూమి పైకి తెచ్చే గగన్‌యాన్1 మ్యాన్ మిషన్ ప్రయోగాన్ని నిర్వహించే లక్ష్యంతో ఇస్రో పనిచేస్తుంది. అందులో భాగంగానే అక్టోబర్ మూడవ వారంలో గగన్ యాన్ ప్రయోగానికి సంబంధించి క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టమ్‌గా పిలచే.. ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఇస్రో సన్నాహాలు సిద్ధం చేస్తోంది. ఇస్రో ఈ గగన్ యాన్ ప్రయోగాన్ని నిర్వహించేందుకు శాస్త్రవేత్తలు ఇప్పటికే పలు రకాల పరీక్షలు విజయవంతంగా నిర్వహించి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ఇప్పుడు గగన్‌యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి ప్రయోగాత్మక ప్రయోగంగా జరిపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు.

## నేడు జీ-20 సదస్సు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు ఢిల్లీకి రానున్నారు. అయితే...ఎక్కువ మంది అధినేతలు, ప్రతినిధులు మాత్రం రేపు వచ్చేందుకు ఎలాన్ చేసుకున్నారు. విఐపిలను ఆహ్వానించేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేసింది. వీవీఐపీల విమానాలు ల్యాండ్ అయ్యేందుకు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్ట్‌లో ఏర్పాట్లు చేశారు. అతిథులకు ప్రత్యేక శాకాహార వంటలు తయారు చేయనున్నారు. బంగారం, వెండి పాత్రల్లో అతిథులకు వడ్డించనున్నారు. వెండి గ్లాస్‌లపై జాతీయ పక్షి అయిన నెమలిని చెక్కించారు. వీటితోనే డ్రింక్స్ అందించనున్నారు. జీ20 సదస్సుకు హాజరు కాబోతున్న వివిధ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ఇతర నేతల సతీమణులకు ప్రత్యేక విందు ఇచ్చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలోని జైపూర్ హౌస్‌లో స్పె షల్‌గా మధ్యాహ్న విందు ఇవ్వాలని అనుకుంటున్నారు. ఈక్రమంలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన మెనూలో చిరు ధాన్యాల ఆహార పదార్థాలను కూడా చేర్చారు. నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్ కు కేంద్రమైన జైపూర్ హౌస్‌లో ప్రత్యేక పెయింటింగ్స్, పేరొందిన శిల్పాలు, అద్భుతమైన ఫొటోలతో పాటు అనేక రకాల కళాకృతులు ఉన్నాయి.

## జీ20 లక్ష్యాలు ప్రపంచ వ్యాప్తం చేస్తం : మోడీ

(మొదటిపేజీ తరువాయి)

కానుందని అభిప్రాయపడ్డారు. సమిట్‌కు అధ్యక్షత వహించే దేశంగా ప్రతి ఒక్కరి స్వరం వినిపించేలా అవకాశాలను విస్తరింపజేస్తామని చెప్పారు. 125 దేశాల నుంచి పాల్గొన్న వాయిస్ ఆఫ్ గ్లోబల్ సమిట్.. ఇండియా అధ్యక్షత వహించిన కార్యక్రమాల్లో అగ్రగామిగా ఉందన్నారు. అసమ్మతిపై ఐక్యత విజయం సాధించే ప్రపంచాన్ని పెంపొందించే సహకార బీజాలను నాటడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ మేరకు మోదీ తన బ్లాగ్లో ఒక ప్రెస్‌నోట్‌ను గురువారం రిలీజ్ చేశారు. ''మానవ జీవితాన్ని మెరుగుపరచడానికి మేము ఒకే గ్రహంగా కలిసి వస్తున్నాం. మేము అభివృద్ధి కోసం ఒక కుటుంబంలా ఒకరికొకరు మద్దతు ఇస్తున్నాం. సమాన, ఉజ్వల భవిష్యత్తు కోసం మేము కలిసి ముందుకు సాగుతున్నాం'అని మోదీ పేర్కొన్నారు. కరోనా తర్వాత ప్రపంచ దేశాల పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గ్లోబల్ సౌత్ నుంచి ఇన్పుట్లు, ఆలోచనలను సేకరించడానికి ఇది ఒక ముఖ్యమైన వేదిక అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా, ఆహారం, పోషకాహార భద్రత పెద్ద సవాల్‌గా మారిందన్నారు. దీన్ని ఎదుర్కోవడంలో మిల్లెట్స్ లేదా శ్రీఅన్నా గొప్ప సహాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్‌ను కూడా ప్రోత్సహిస్తుందన్నారు. అంతర్జాతీయ మిల్లెట్ ఇయర్‌లో.. శ్రీఅన్నను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లామని వివరించారు.

## ఇండియా కూటమితో ప్రభుత్వంలో భయం

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టారు. అయితే ప్రభు త్వంలో భయం పట్టుకుందని, నా దృష్టిలో పేరు మార్పు వ్యవహా రం భయం నుంచి వచ్చిన స్పందన అని రాహుల్ పేర్కొన్నారు. బెల్జియంలోని బ్రసెల్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ సర్కార్‌పై తమ పార్టీ అదానీ వ్యవహారం, క్రోనీ క్యాపిటలిజంపై విరుచుకుపడినప్పుడల్లా ఆయన ప్రజల దృష్టిని మరల్చేందుకు సరికొత్త డ్రామాతో ముందు కొస్తారని ఆరోపించారు. విపక్ష కూటమి పేరు ఇండియా ఇప్పుడు మోదీ ప్రభుత్వంలో వణుకు పుట్టిస్తోందని అన్నారు. ఇండియా కూటమి పేరు ప్రధానిని చికాకు పెడుతున్నదని, అది ఎంతగా అంటే దేశం పేరు మార్చేటంతగా అంటూ ఇది అసంబద్ధమని రాహుల్ మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. దేశాన్ని ఇండియాభారత్ అని రెండు పేర్లతో పిలవడం అద్భుతమైన ఆలోచన అని రాహుల్ పేర్కొన్నారు. ఇండియా రాష్ట్ర సమాఖ్య అని రాజ్యాంగం పేర్కొందని, తన సభ్యులతో సంప్రదింపులు జరపడం ద్వారా సమాఖ్యను బలోపేతం చేయడం కీలకమన్నారు. దేశభవితవ్యాన్ని మార్చేందుకు కాషాయ సర్కార్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారాన్ని కేంద్రీకృతం చేయాలని, సంపద కొద్దిమందికే పరిమితం చేయాలని, భారత ప్రజల మధ్య సంప్ర దింపులను నియంత్రించాలన్నది బీజేపీ విజన్ అని దుయ్యబట్టారు. దేశంలో గాంధీ, గాడ్సే విజన్‌ల మధ్య పోరాటం జరుగుతున్నదని రాహుల్ అభివర్ణించారు. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలను కాపాడుకుంటూ ప్రజల గొంతుకగా నిలవాలన్నదే తమ పార్టీ ఆకాంక్ష అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## ఖర్గేకు అందని రాష్ట్రపతి విందు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ జి20 ఆహ్వాన పత్రికలో ఇండియాకు బదులుగా భారత్ అని ప్రస్తావించడం పెద్ద వివాదాన్నే సృష్టించింది. అధికారి ఆహ్వానాలలో మొదటి సారి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడం సంచలనం సృష్టించింది.

# తెలంగాణపై బీజేపీ ఫోకస్

(మొదటిపేజీ తరువాయి)

ప్రచార కమిటీ పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే దానిపై శుక్రవారం విస్తతంగా చర్చించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో స్టార్ క్యాంపెనర్‌గా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పనిచేస్తున్నారు. ఆయనకు ధీటుగా ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చ సాగింది. మునుగోడు ఎన్నికల ఓటమి తర్వాత ఇన్ యాక్టివ్‌గా ఉన్న రాజగోపాల్ రెడ్డిని యాక్టివ్ చేయడానికి ఈ పదవి ఉపయోగపడుతుందని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అధిష్టానానికి డీకే అరుణ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు పేర్లను రాష్ట్ర నాయకత్వం పంపినట్లు సమాచారం.ఇక మ్యానిఫేస్టో కమిటీ బాధ్యతలు మాజీ ఎంపీ వివేక్ లేదా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మ్యానిఫేస్టో కమిటీలో మాజీ ఐఏఎస్, మాజీ ఐపీఎస్ లకు అవకాశం కల్పించనున్నారు. ఇక మీడియా కమిటీతో పాటు మొత్తం 22 కమిటీలను ప్రకటించడానికి బీజేపీ కసరత్తు చేస్తోంది. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలను ఖాళీగా ఉంచకుండా పార్టీకి వినియోగించుకోవాలని లెక్కలు వేస్తున్నారు. కమిటీ కసరత్తు దాదాపు పూర్తయ్యింది. అధిష్టానం ఆమోద ముద్ర వేసి విడుదల చేయడమే తరువాయి అన్నట్టుగా ఉంది. దీంతో మొత్తానికి నేతలకు పనివిభజనలో భాగంగా కీలకమైన నేతలందరికీ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. అయితే ఎవరి పనులు వారు చేసుకుంటారో.. ఒకరి దాంట్లో ఒకరు జోక్యం చేసుకుని చిందరవందర చేసుకుంటారో చూడాల్సి ఉంది. తెలంగాణపై బీజేపీ పెట్టిన నజర్ ఏమేర ఫలిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



## కేంద్ర నిధులపై తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్

### ఎన్నికల పోరాటనికి బిజెపి శ్రేణులు సిద్దంగా ఉండాలి

### కిషన్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): కేంద్ర నిధుల విషయంలో సీఎం కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ళ కాలంలో కేసీఆర్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయటంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. పోటీ పరీక్షలను కూడా నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్ సర్కార్ అంటూ విరుచుకుపడ్డారు. సెప్టెంబర్ 17ను అత్యంత ప్రతిష్టాత్మకంగా కేంద్రం నిర్వహిస్తోం దన్నారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా.. సెప్టెంబర్ 17నుంచి అక్టోబర్ 2వరకు సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. వివిధ రూపాల్లో 27 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణకు ఇప్పటి వరకు కేంద్రం ఇచ్చిందని తెలిపారు. డబుల్ బెడ్రూం, పెన్షన్లపై కేసీఆర్ ఇచ్చిన మాట మాట తప్పారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నరోత్తమ్ నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా జహీరాబాద్‌కు చెందిన ఏర్పుల నరోత్తమ్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉత్వర్వులను ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఏర్పుల నరోత్తమ్‌కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు ఏర్పుల నరోత్తమ్ ధన్యవాదాలు తెలిపారు.



**నరోత్తమ్ రాజకీయ ప్రస్థానమిదీ..**

ఏర్పుల నరోత్తమ్ జహీరాబాద్లోని పస్తాపూర్లో 1965, ఏప్రిల్ 19 వ తేదీన చంద్రమ్మ, నర్సయ్య దంపతులకు మూడో సంతానంగా జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1987 సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్గా ఉద్యోగం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు కాలువల డిజైన్లలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ప్రమోషన్ పొందారు. సింగూరు ప్రాజెక్టు గేట్ల ఇంచార్జిగా వ్యవహరించారు. వికారాబాద్లో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇంచార్జిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రజా సేవ చేయాలనే ఉద్దేశంతో 2008లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల బాట పట్టారు. 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. మార్జినల్ ఓట్లతో నరోత్తమ్ ఓటమి చవిచూశారు. 2019లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2023, జులై 6వ తేదీన బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఏర్పుల నరోత్తమ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## 17న హస్తం గూటికి తుమ్మల, మైనంపల్లి, యెన్నం

(మొదటిపేజీ తరువాయి)

వేణుగోపాల్ వద్ద తుది నిర్ణయం జరిగినట్లు తెలుస్తోంది. వారికి మల్కాజిగిరి, మెదక్ అసెంబ్లీ స్థానాలను కేటాయించడానికి కాంగ్రెస్ అంగీకరించినట్లు సమాచారం. ఇక మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కొన్ని రోజులుగా కాంగ్రెస్ నాయకుల చర్చలు కొనసాగుతున్నాయి. తుమ్మల ఇంటికి వెళ్లిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత ఖమ్మంలో పొంగులేటి, భట్టి విక్రమార్కలు ఆయన్ని కలిశారు. ఈ చర్చలకు కొనసాగింపుగా కేసీ వేణుగోపాల్ మాట్లాడినట్లు తెలుస్తోంది. తుమ్మల ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే విషయమై ఇంకా స్పష్టత రావల్సి ఉంది. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో ఏదో ఒకచోటు నుంచే పోటీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కూకట్‌పల్లి నుంచి తుమ్మల పేరును కొందరు సూచించినట్లు తెలిసింది. కాంగ్రెస్ ప్రముఖ నాయకులు ఖమ్మం జిల్లా నుంచే ఆయనను పోటీలో దించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. మహబూబ్‌నగర్‌లో గతంలో బీజేపీ తరపున గెలుపొందిన యెన్నం శ్రీనివాసరెడ్డి ఈ నెల 17నే కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. కొంతకాలంగా ఈయన కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటీవలే ఆయన్ని సస్పెండ్ చేస్తూ బీజేపీ నిర్ణయం తీసుకొంది. వీరితో పాటు మరికొందరితోనూ కాంగ్రెస్ నేతలు చర్చిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు.. పార్టీలో తనకు ప్రాధాన్యం ఇవ్వలేదని అసంతృప్తిగా ఉన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని అధిష్టానం బుజ్జగించింది. పది రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామంటూ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, సంపత్‌కుమార్‌లు గురువారం తెల్లవారుజామున ఆయన్ని.. కేసీ వేణుగోపాల్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ కొంతసేపు మాట్లాడాక.. వేణుగోపాల్, కోమటిరెడ్డిలు ఒకే కారులో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లారు. దారిలో వెంకట్‌రెడ్డి తన ఆవేదనను, అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎంపీని, సీనియర్‌నైన తనకు రాష్ట్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో, ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీలో, సీడబ్ల్యూ స్థానం కల్పించకపోవడాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. తనకంటే జూనియర్‌లు, ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వారికి అవకాశమిచ్చారని వాపోయినట్లు సమాచారం. కొందరికి కీలకమైన రెండేసి స్థానాల్లో చోటు కల్పించడాన్నీ ప్రశ్నించినట్లు తెలిసింది. తన ఆవేదన అర్థం చేసుకోగలనన్న వేణుగోపాల్.. ఉద్దేశపూర్వకంగా ఎవరినీ పక్కనపెట్టలేదని.. తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## ఐదో ఏట గవర్నర్ తమిళసై

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా శుక్రవారం రాజ్‌భ వన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ముఖ్యమంత్రి కేసీ ఆర్‌పై తమిళసై పొగడ్తల వర్షం కురిపించారు. కేసీఆర్ ఎంతో అనుభవం, ముందు చూపు ఉన్న నాయకులు అంటూ ఆకాశానికి ఎత్తేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు అంశంలో అప్పట్లో తన ఫోన్ ట్రాప్ చేసారని కామెంట్స్ చేసింది వాస్తవమన్నారు. కొద్దిగా మిస్ కమ్యూనికేషన్ వల్ల అలాంటి వ్యాఖ్యలు జరుగుతాయని... తాను తెలుసుకోవడానికి చాలా సమయం పట్టిందని గవర్నర్ తమిళిసై చెప్పుకొచ్చారు. గవర్నర్‌గా తాను రాజకీయాలు చేయలేదని ప్రజలకు సేవ చేసేందుకే ప్రయత్నించానని తమిళిసై తెలిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తనపై.. ఇక్కడి ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానాలకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఎక్కడ ఉన్నా తెలంగాణతో బంధం మరిచిపోనని.. సవాళ్లకు, పంతాలకు భయపడే వ్యక్తిని కానని గవర్నర్ తెలిపారు. బాధ్యతలు, విధులను సమర్థవంతగా నిర్వర్తిస్తూ.. తెలంగాణలో గవర్నర్‌గా నాలుగేళ్ల కాలం పూర్తి చేసుకున్నానని సంతృప్తి వ్యకతం చేశారు. అలాగే కోర్టు కేసులకు, విమర్శలకు భయపడబోనన్నారు. ప్రొటోకాల్ ఉల్లంఘనతో తనను కట్టడి చేయలేరని తెలంగాణ ప్రజలకు సేవ చేయడానికి వచ్చా... ప్రజల విజయమే విజయమని తమిళిసై వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వంతో వివాదం పెట్టుకునే ఉద్దేశం.. కొట్లాడే ఉద్దేశం లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సీనియర్ లీడర్.. పవర్ ఫుల్ నేత. నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన నేను చూస్తున్నా. రాజ్‌భవన్‌కి, ప్రగతి భవన్‌కు గ్యాప్ లేదు. సీఎంతో ఎలాంటి దూరం లేదు. దూరం గురించి నేను పట్టించుకోను... తన దారి తనదేనన్నారు. ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఉంది కానీ గవర్నర్ ఆఫీస్‌కు కొంత లిమిట్ ఉందని తమిళిశై గుర్తు చేశారు. నిధుల కొరత కూడా ఉందన్నారు. ప్రజలకు సేవ చేయడం తప్ప..పొలిటికల్ ఎజెండా లేదన్నారు. తనది మోసం చేసే తత్వం కాదని స్పష్టం చేశారు. తెలంగాణ బర్త్ డే నా బర్త్ డే ఒకేరోజు. నా మైండ్ లో ఎప్పుడూ ప్రజలకు సేవ చేయాలనే ఉంటుందన్నారు. తాను నిరంతరం సంతోషంగా ఉండే వ్యక్తినన్నారు. పుదుచ్చేరికి కూడా గవర్నర్ గా ఉన్నా.. తెలంగాణ ప్రజల కోసం ఎక్కువ టైం స్పెండ్ చేస్తున్నా. అడ్మిస్టేషన్ పరంగా రెండు రాష్ట్రాలకూ నా బాధ్యత నిర్వర్తిస్తున్నా. ఇక్కడ జిల్లాలకు వెళ్తే ఐఏఎస్ అధికారులు రారు. కానీ, పుదుచ్చేరిలో సీఎస్ సహా చాలా మందిని పర్యవేక్షిస్తున్నాను. నాకు గౌరవం ఇస్తారా.. నా పనిని గుర్తిస్తారా? అనేది నాకు అవసరం లేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ బిల్లుపై అనవసర కాంట్రవర్సీ జరిగింది. నేను ఆర్టీసీ కార్మికుల లబ్దికోసమే బిల్లుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాను. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అనేది కేటగిరి ఉంటుంది. గవర్నర్ కోట ఎమ్మెల్సీలపై ప్రభుత్వం కేటగిరి పూర్తిగా స్పష్టత ఇవ్వలేదు. గవర్నర్ కోట ఎమ్మెల్సీ అనేది పొలిటికల్ నామినేషన్ కాదు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కి అర్హత ఉందనిపిస్తే.. సంతకం చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. మెడికల్ కాలేజీల వ్యవహారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలి. మెడికల్ కాలేజీలు ఇవ్వడానికి కేంద్రం అడిగిన సమయంలో రాష్ట్రం స్పందించలేదనే విషయాన్ని కేంద్రం చెప్పింది. తెలంగాణ రాష్ట్రానికి కూడా మెడికల్ కాలేజీలు కేంద్రం ఇచ్చిందన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలు రెండూ ఒక్కటే

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి, అరవింద్‌ను అడుగుతున్నా.. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నా ఎందుకు బీజేపీ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అరవింద్ కూడా మోదీ చెప్పింది తప్ప ఏం చేయలేరన్నారు. కాంగ్రెస్ నేతలపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టిన బీజేపీ కేసీఆర్‌పై ఎందుకు పెట్టలేదని నిలదీశారు. కేసీఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాండ్, ల్యాండ్, మైన్ అన్ని దందాల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రతీ అరాచకాలకు బీఆర్ఎస్, కేసీఆర్ కారణమని ఆరోపించారు. కేసీఆర్ లక్ష కోట్లు దాచుకున్నారన్నారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50కోట్లు ఖర్చు చేసి గెలవలనుకుంటున్నారని.. ఈ ఎన్నికల్లో కేసీఆర్ 5 వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రం ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని తెలిపారు. రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర అప్పు చేసిండు కేసీఆర్ అంటూ మండిపడ్డారు. జీవన్ రెడ్డి ఒక ఈడీ అమీన్ అని... ఆర్మూర్‌కు ఆయన చేసిందేం లేదన్నారు. జమిలి పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నాయన్నారు. ఇద్దరు కాదు... వంద మంది వచ్చినా కాంగ్రెస్‌ను ఏం చేయలేరని స్పష్టం చేశారు. ఆర్మూర్ గడ్డపైకి నేను వస్తాను... కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాను.. మీరు ధైర్యంగా ఉండండని అన్నారు.



## వినాయక నిమజ్జనంలో నిబంధనలు యధాతథం


### స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): ఈ ఏడాది వినాయక చవితి వేడుకల్లోనూ అవే ఉత్తర్వులు కొనసాగుతాయని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిబంధనల మేరకే నిమజ్జన్నం సాగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని గతేడాది తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పీఓపీ విగ్రహాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది.పీఓపీతో తయారు చేసిన విగ్రహాలపై నిషేధం ఎత్తివేయాలని తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. మరోవైపు గతేడాది కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి హుస్సేన్ సాగర్‌లో పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారని న్యాయవాది వేణుమాధవ్ కోర్టు దఅష్టికి తీసుకెళ్లారు. ఆధారాలతో కోర్టు ధిక్కరణ పిటిషన్ వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం పేర్కొంది. పీఓపీ విగ్రహాల తయారీపై నిషేధం ఎత్తివేయాలన్న పిటిషన్‌పై విచారణ సెప్టెంబరు 25కి వాయిదా వేసింది.

## 15 గంటల కరెంట్ ఇస్తే ఎంపీ పదవికి రాజీనామా చేస్తా

### కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): మంత్రి హరీష్ రావుకు కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో వ్యవసాయానికి రోజుకు 15 గంటల కరెంట్ ఇస్తున్నామని నిరూపిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేయట్లేదని రైతులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు 'కరెంట్ ఇస్తున్నామని ఓ ఊదరగొడతం కాదు.. ఏ ఊరికైనా పోదాం.. మీరు చెప్పినట్లు కరెంట్ ఉంటే చూపించండి. నేను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. మీకు చచ్చే వరకూ పదవులు కావాలి. మీరు చెప్పినంత కరెంట్ లేకపోతే కనీసం రైతులకు క్షమాపణ చెప్పాలి.' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలకు పదవులు కావాలి కానీ తమకు అవసరం లేదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. దళిత, బీసీ, మైనార్టీ బందులన్నీ కేసీఆర్ దుకాణం బంద్ కోసమే అంటూ వ్యాఖ్యలు చేశారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. అసంతృప్తి కాంగ్రెస్ పార్టీలో కాదని.. జనగామ, స్టేషన్ ఘనపూర్‌లో చూడండి తమకే తెలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. రెగార్డు రవీందర్ ది ఆత్మహత్య కాదని ముమ్మాటికీ ప్రభుత్వ హత్య అనే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విరుచుకుపడ్డారు. రెగార్డులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ డబ్బులను నమ్ముకొని రాజకీయం చేస్తే, తాము ప్రజల్ని నమ్ముకున్నామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కొంగర కలాన్ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు భవిష్యత్ భరోసా ఇవ్వబోతున్నామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.



## చిన్నారులకు ఉపాధ్యాయ బృందం ఆర్థిక భరోసా

- చేయూతనందించిన గ్రామస్తులు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ జెడ్పిహెచ్ఎస్‌లో విద్యను అభ్యసిస్తున్న దొడ్డి శిరీష, ఇందుప్రియాల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న డి. శ్రావణి, రిషికల తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందడంతో అనాథలుగా మిగిలారు. ఈ మేరకు అనాథలుగా మారిన ముగ్గురు పిల్లల భవిష్యత్ కోసం పాఠశాల తరుపున రూ.1 లక్ష 66 వేలు, గ్రామస్తుల తరుపున రూ.60 వేలు పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలుగా మారిన ఆడపిల్లల కోసం తమ స్కూల్ తరుపున విద్యాభ్యాసంతోపాటు మంచి భవిష్యత్తుకు కూడా ఆదుకుంటామని వారు తెలిపారు. ఇంకా ఎవరైనా పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం గ్రామ ప్రజలు తోడుగా ఉండి వారికి అన్ని విధాలుగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి కుమార్, ఉపాధ్యాయ బృందంతోపాటు గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు




దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులతో వేధారణలు నిర్వహించి గ్రామంలో ప్రతి వీధిలో పిల్లలతో సంబరాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజు, ఎస్ఎంసి ఛైర్మన్ దశరథం, పాఠశాల ఉపాధ్యాయులు త్యాగరాజు, నరేష్‌రెడ్డి, అనిల్, సింహ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే గౌడన్నల అభివృద్ధి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్



నంగునూరు, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ఐక్యతతోనే గీత కార్మికుల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు. ఈనెల 10వ తేదీన సిద్దిపేటలోని మహారేణుక ఎల్లమ్మ దేవి గౌడ కళ్యాణ మండపం మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం, గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జన సమీకరణలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నర్మెట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న సిద్దిపేటలో గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి గీతా కార్మికులు చెల్లించే అనేక రకాల పన్నులను రద్దు చేసిందన్నారు. వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున గీత కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు రంగు రాజు గౌడ్, సంఘం అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్, మహేందర్ గౌడ్, చంద్రం గౌడ్, రాములు గౌడ్, సత్తయ్య గౌడ్, పోచయ్య గౌడ్, ఆకుల రాజు గౌడ్, దశరథం గౌడ్, వేణు గౌడ్, విజయ్ గౌడ్, పరశురాములు గౌడ్ పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: జిల్లా మహిళా సమైక్య భవనం, మహిళా ప్రాంగణం, వృద్ధాశ్రమ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో రూ. 4 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తున్న జిల్లా మహిళ సమైక్య భవనం, రూ. 1 కోటి నిర్మాణ వ్యయంతో వృద్ధాశ్రమం, రూ. 70 లక్షలతో నిర్మి స్తున్న మహిళా ప్రాంగణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా ప్రాంగణం పనులు దాదాపు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో కాంట్రాక్టర్‌ను అభినందించారు. ప్రహరీ గోడ వెంబడి లోపల పెద్ద మొక్కలు పెట్టాలని సూచించారు. కాంట్రాక్టర్లు సమన్వయంతో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువు లోపల ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రాంగోపాల్‌రెడ్డి, అదనపు డిఆర్‌డిఏ పిడి రవిందర్, పిఎస్‌యుడబ్ల్యూఐడిసి పిడి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు మత్స్యకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ

- హాజరుకానున్న మంత్రులు
- చింతల్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: మత్స్య సహకార సంఘ సభ్యుల గుర్తింపు కార్డులను త్వరలోనే పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఈనెల 10వ తేదీన రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, పశు సంవర్ధక మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా మత్స్య శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉచిత చేపలు వదిలే కార్యక్రమం చింతల్ చెరువులో ఉన్నందు





న వాటి పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పత్తి మార్కెట్‌లో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గల మత్స్యకార సహకార సంఘ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఎంపిడిఓ, ఎంపిఓలు గుర్తింపు కార్డుల పంపిణీకి గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన శిభిరాల్లో పంపిణీ చేయాలన్నారు. కార్డును నేరుగా సభ్యుడికే అందజేయాలన్నారు. అందరికీ భోజన ఏర్పాట్లు కల్పించాలన్నారు. వాహనాల పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, ప్రజాప్రతినిధులు వేలేటి రాధాకృష్ణశర్మ, కడవేర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలి

- సిపిఐయం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో

చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గమనంలో ఉంచుకొని గతంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీని పూర్తి స్థాయిలో రైతులందరికీ వర్తింపజేయాలని, కొత్త రుణాలు అందించాలని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. రుణమాఫీ అమలు చేస్తున్న క్రమంలో బ్యాంకు అధికారులు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులకు ఎలాంటి సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న బ్యాంకు సిబ్బంది తీరును సిపిఐఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ మేరకు శుక్రవారం చేర్యాల ఎస్‌బిఐ బ్యాంకు ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి పలు డిమాండ్‌లతో కూడిన మెమోరాండం బ్యాంక్ మేనేజర్ శ్రీలతకు అందించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొంతమందికే బ్యాంకు అధికారులు అమలు చేస్తున్నారని, 2018 వరకు బ్యాంకులో రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ కావడం లేదని, మాఫీ అయినవారికి అసలు, వడ్డీ కలిపి లక్ష రూపాయల లోపు ఉన్నప్పటికీ ఇందులో కొంత మేరకు రుణమాఫీ చేస్తున్నారని, ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని సిపియం పార్టీ రైతు సంఘం నిర్వహించే పోరాటాలకు బాధిత రైతులందరూ పార్టీలకతీతంగా పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ కార్యకర్తలు రాళ్లబండి నాగరాజు, గొర్రె శ్రీనివాస్, మేడిపల్లి చందు, బోయిని మల్లేశం, పోలోజు శ్రీహరి, గుండ్ర రవిందర్, రాళ్లబండి భాస్కర్, ఎండి ఎజా, ఇప్పకాయల శోభ, రైతు సంఘం కార్యకర్తలు ఆముదాల నర్సిరెడ్డి, పోనుగోటి శ్రీనివాస్‌రెడ్డి, బైకరి శ్రీనివాస్, బైర లింగం, చిమ్మ అంజయ్య, కర్రె సత్తయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- అందె జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్‌పోలింగ్





మిరుదొడ్డి, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ప్రతి ఓటరుకు వజ్రాయుధంతో సమానమని అందె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి తెలిపాడు. శుక్రవారం రోజున విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో సర్పంచ్ పదవికి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ మాక్ పోలింగ్‌లో ఎన్నికల అభ్యర్థులుగా నర్మెట అర్చన పార్వతి రూప, లగిశెట్టి విశాల్,, నర్మెట సాయికుమార్‌లు పోటీలో నిలిచారన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాహుల్‌రెడ్డి, స్టేజ్ టు అధికారిగా రాజేందర్, ప్రిసైడింగ్ అధికారిగా గణపతి, ఏపిఓగా ధనుష్‌రెడ్డి, పోలీస్ అధికారులుగా నవీన్‌కుమార్, ప్రణవిలు విధులు నిర్వహించినట్లు తెలిపారు. మాక్ పోలింగ్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సర్పంచ్‌గా నర్మెట అర్చనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే ఎన్నికలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్ నిర్మాతలనే రాజకీయ నాయకులుగా ఎన్నుకునే అవకాశం ఉంటుందని, ఉత్తమ నాయకులను ఎన్నుకోవడంలో వారిలో చైతన్యం నింపడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి కావద్దని, ఓటును వజ్రాయుధంగా భావించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, అంజుకుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గౌస్, మియాస్ , అజయ్ కుమార్, విజయ్ కుమార్, అశోక్‌లు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారం పట్ల సరైన అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం రోజున దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్ తిరుమలాపూర్ గ్రామ రైతు వేదికలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పాఠశాల విద్యార్థినిలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ వాటి విలువలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతినెల తల్లి, బిడ్డల బరువు, ఎత్తు తూచి పోషకాహార లోపం ఉన్న పిల్లలకు వైద్యాధికారుల సూచన మేరకు అదనపు పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకురావడానికి స్పషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంఆర్ఓ సుజాత, ఇందుప్రియాల్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ కిరణ్, గ్రామ సర్పంచ్ భాగ్య, ఎంపిటిసి దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, పోషణ్ అభియాన్ సిబ్బంది జిల్లా కో ఆర్డినేటర్ వెంకట ప్రసాద్, దుబ్బాక బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్‌వైజర్ గిరిజ, ఏఎన్ఎం మార్త, ఆశలు రాణి, కృష్ణవేణి, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పత్తి పంటలో పారావిల్ట్ నివారణ చర్యలు తప్పనిసరి

- మండల వ్యవసాయ అధికారి వసంతరావు

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తిపంటలో ఏర్పడే పారాబిల్ట్ రుగ్మతకు నివారణ చర్యలు తీసు కోవాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. నీరు ఎ క్కువగా ఉండే పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారావిల్ట్ ఒక భౌతి క రుగ్మత అని, దీని వల్ల ఆకులు ఎండిపోవడం, రంగు మారడం జరుగు తుం దని, ఈ తెగులు విస్తరించే కొద్ది ఆకులు రంగు రాలిపోవడం నుండి కాంస్యం/ఎరుపు రంగులోకి మారుతాయన్నారు. పారావిల్ట్‌ను 'సడెన్ వి ల్ట్' అని కూడా పిలుస్తారని, ఇది పొలంలో చెదురుమదురుగా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుందన్నారు. పారావిల్ట్ నివారణకై ప్రత్యేకంగా ఎలాంటి పద్ధతి అందుబాటులో లేదని, కానీ మొక్కల వేళ్ల చుట్టూ ఉన్న అధిక నీటిని ముగురు కాలువల ద్వారా తొలగించడంతో కొంత వరకు దీనిని నివారిం చవచ్చన్నారు.



ఒక లీటర్ నీటిలో 15 గ్రాముల యూరియా, 15 గ్రాముల పొటాష్, 2 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి ద్రావణాన్ని తయారు చేసి 100-150 లీటర్ల ద్రావణాన్ని వేళ్ల దగ్గర పోయాలని, ఈ ద్రావణం మొక్క కు కావాల్సిన పోషకాలను తక్షణం అందిస్తుందని, ఫంగల్ తెగుళ్లను రా కుండా నివారిస్తుందన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాల ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులు అందె విజయ్ జన్మదినం సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని గట్టుతోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు, ప్యాడ్‌లు, కాపీ రైటింగ్ బుక్కులను స్థానిక కౌన్సిలర్ యాట కనకమ్మ యాదగిరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వంగ విజయ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్ కనకమ్మ యాదగిరి మాట్లాడుతూ గట్టుతోట పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూనే, దాతల సహకారం ఉన్నట్లయితే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు అందె విజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సామాగ్రి అందిండం అభినందనీయమని, అయనకు అందరి తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ యాట లింగయ్య, ఉపాధ్యాయులు కోడిపల్లి ప్రశాంత్ కుమార్, అమలత దితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలి

- ఏఎంసి ఛైర్మన్ మల్లేశం



చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్: సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సైతం మూడవసారి ఎమ్మెల్యే కావాలని కోరుతూ చేర్యాల పట్టణ కేంద్రంలోని ఉప్పలమ్మ గుడి వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌స ఉంకరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ముడుపు కట్టారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడవసారి సీఎం కావాలని, అదేవిధంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ ఉప్పలమ్మ గుడి వద్ద ముడుపు కట్టడం జరిగిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడే వారు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి అని, భగవంతుడు, ప్రజల ఆశీస్సులతో వారు ముచ్చటగా మూడవసారి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, ఏఎంసి కార్య దర్శి గ్యాదరి పరమేశ్వర్, మున్సిపల్ ఛైర్మన్ అంకుగారి స్వరూప రాణి, పాలకవర్గ సభ్యులు శనిగరం సత్యానారాయణ, నల్లగొప్పుల రాములు, మైకా ఉమామహేశ్వర్, బుట్టి ఆగమల్లు, తాటికొండ సదానందం, జిల్లాల మహేందర్‌రెడ్డి, బామండ్లపల్లి రాజు, వంగ రామరాజు, బీమరాజు, మెరుగు కృష్ణ, జిల్లా రాజేశం, బుచ్చిరాములు, పిలిగిల్ల పూర్ణచందర్ పాల్గొన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి ఆర్టీసి బస్టాండ్

- టిఎస్ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఈడి పురుషోత్తం నాయక్

గజ్వేల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: గజ్వేల్ పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్‌ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని టిఎస్ ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లలో నిర్మిస్తున్న బస్టాండ్‌లు, గజ్వేల్ పట్టణంలో నిర్మిస్తున్న బస్‌బేను ఆయన పరిశీలించారు. ఆర్టీసి బస్టాండ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలను పంచాయతీరాజ్ డిఈఈ అజయ్, ఏఈ నాగేందర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆర్టీసి బస్టాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట సంగారెడ్డి రీజియన్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ రీజియన్ మేనేజర్ దైవాదీనం, పంచాయతీరాజ్ డిఈఈ అజయ్ పాల్గొన్నారు.

# హైస్కూల్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు స్కిట్, కవితలు పాటల రచన పోటీలు

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



వరంగల్, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి : స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా జిల్లాలోని ఓటర్లను చైతన్యం పరిచేందుకు హైస్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు స్కిట్, కవితల పోటీలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్కిట్ పోటీలకు 9 నుండి 12 వ తరగతి చదువుతున్న వారు ఒక కేటగిరీగా, డిగ్రీ ఆపైన చదువుతున్న వారు ఒక కేటగిరీగా నామినేషన్లు తీసుకోబడునని తెలిపారు.

**పోటీల్లో పాల్గొంటున్న వారి స్కిట్, వీధి నాటకాలు....**

యువ, పట్టణ ఓటర్లు ఎక్కువగా ఓటింగ్ లో పాల్గొనేలా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, నైతికంగా ఓటువేసే విధంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా ఉండాలన్నారు. ఇలా వచ్చిన స్కిట్‌లలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి కి 10 వేలు, రెండవ బహుమతి కి 8 వేలు, మూడవ బహుమతి కి 5 వేలు వీటితో పాటు సర్టిఫికేట్ ఇవ్వబడునని అన్నారు. ఈ స్కిట్‌లు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, భాషలలో దేనీలోనైనా, చేయవచ్చునని, జిల్లా స్థాయిలో ఎన్నిక కాబడిన స్కిట్ లను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ బహుమతికి 20 వేలు, ద్వితీయ బహుమతి కి 15 వేలు, తతీయ బహుమతికి 12 వేలతో పాటు సర్టిఫికేట్ లు అందజేస్తారని తెలిపారు. ఈనెల 18 వ తేదీలోగ స్కిట్ కి సంబందించిన ఫోటోలు, వీడియోలను అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి 9848878455 అనే నెంబర్ కు వాట్సాప్ పంపించాలన్నారు. 9 నుండి 12 వ తరగతి విద్యార్థులకు పద్యాలు, కవితలు, పాటల రచన పోటీలు వీటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి 5 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతికి 4 వేలు, సర్టిఫికేట్, తతీయ బహుమతికి 3 వేలు, సర్టిఫికేట్ ఇవ్వబడునని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి కి 10 వేలు, సర్టిఫికేట్, ద్వితీయ బహుమతికి 8 వేలు, సర్టిఫికేట్, తతీయ బహుమతికి 5 వేలు, సర్టిఫికేట్ ఇస్తారని పాటలు, పద్యాలు, కూడా నాలుగు భాషలలో దేనీలోనైనా ఉండవచ్చునని అన్నారు. జిల్లాలోని 9,10 వ తరగతి విద్యార్థులు తమ రచనలని తమ స్కూల్ హెడ్‌మాస్టర్‌కి అలాగే, ఇంటర్ విద్యార్థులు తమ కళాశాల ప్రిన్సిపాల్‌కి సెప్టెంబర్ 18 లోపు పంపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వద్దాశ్రమంలో బియ్యం, నూనె, పప్పు పంపిణీ



హనుమకొండ టౌన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : రెడ్ క్రాస్ హనుమకొండ అద్వర్యంలో స్వయంకషి వద్దాశ్రమంలో 25 మంది వద్దులకు 250కిలోల బియ్యం, 25 కిలోలో నూనె ప్యాకెట్లు, 25 కిలోలో పప్పు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ పాలకవర్గం గురువారం ములుగు రోడ్ దగ్గర ఉన్న స్వయంకషి వద్దాశ్రమం సందర్శించి వదులను పరామర్శించి రెడ్ క్రాస్ హనుమకొండ ఆధ్వర్యంలో 25 మంది వద్దులకు 250 కిలోల బియ్యం, 25కిలోలో నూనె ప్యాకెట్లు, 25కిలో పప్పు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ ఈ ఆశ్రమములో ఉన్న 65 సంవత్సరాలు పైబడిన వారికి చిన్న పిల్లల మాదిరిగా సేవ చేస్తున్న స్వయంకషి వద్దాశ్రమ నిర్వాహకులను అభినందించారు. అదేవిదంగా వచ్చే చలికాలంలో ఈ 25 మంది వద్దులకు దుప్పట్లు పంపిణి చేస్తామని తెలిపారు. ఈ వద్దాశ్రమానికి మా రెడ్ క్రాస్ తరుపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పోట్లపల్లి శ్రీనివాసరావు, స్వయంకషి ప్రెసిడెంట్ శుభ, భాగ్యమ్మ, అనిత, సుగుణ, రాధా,అనూష,ప్రవిత,రమ పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చల్లా దంపతులు




వరంగల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : తన పుట్టిన రోజు సంధర్భంగా పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కుటుంబసమేతంగా వెళ్ళి వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితుల మంత్రోచ్చారణ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ అమ్మవారి దీవెనలు, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసుకోవడం జరిగిందని, మరోమారు దీవించి మూడోసారి కూడా పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గ అభివద్ధికి మరింత పాటుపడుతానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లాకి శుభాకాంక్షలు తెలిపిన సిఎం కేసీఆర్



హనుమకొండ నక్కలగుట్ట, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ళు ఆయు: రారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఖండాంతరాలు దాటిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై అభిమానం



వరంగల్, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి : పరకాల అభివద్ధి ప్రధాత, శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బర్త్ డే సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలో ఉన్న అభిమానులందరూ ఆయన పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో ఖండాంతరాలు దాటి మరీ అమెరికాలో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్నాయి. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉన్న టైమ్స్ స్క్వేర్ ప్లాజా నందు చల్లా అభిమానులు లెనిన్ గౌడ్, స్టాలిన్ పలువురు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. అక్కడున్న స్క్రీన్ పై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వీడియోను ప్రదర్శిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆ వీడియోను చూసిన అక్కడ వారంతా ఎమ్మెల్యే చల్లాకి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం.

## కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని నిరసన

- ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష




జనగామ, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి : విద్యాశాఖలో కాంట్రాక్టుగా పని చేస్తున్న మహిళా ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం జనగామ చౌరస్తాలో సమగ్ర శిక్ష అభియాన్ వారు జిల్లా విద్యాశాఖలో సుమారు 450 మందిమి కాంట్రాక్టు ఉద్యోగులుగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని ఇందుకుగా తమను రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షను జరుపుతున్నామని అన్నారు. ఐదవరోజు నిరసనలోభాగంగావినూత్నరీతిలోనిరసనతెలుపారు.

# పల్లా వద్దు పోచంపల్లి ముద్దు

- ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్



నర్మెట్ట, సెప్టెంబర్ 08, మనం న్యూస్ :రాజకీయాలు కాదు నియోజకవర్గం ముఖ్యం పల్లా రాజేశ్వర్ రెడ్డి వద్దు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ముద్దు ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి మండల సమాఖ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచులు, నాయకులు మాట్లాడారు మండలంలోని బికే తండా, రక్త తండాలలో బీటి రోడ్ల నిర్మాణం కోసం ఐటీడీఏ నిధులు రూపాయలు 5.70 కోట్లు సిసి రోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్సీ నిధులు రూపాయలు రెండు రూపాయలు ఐదు ఐదు కోట్లు మంజూరి ఇప్పించిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మండల అభివద్ధికి ఎంతగానో కషి చేస్తున్నాడని అన్నారు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని అధిష్టానం జనగామ ఎమ్మెల్యే టికెట్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమతిగా అందజేస్తామని అన్నారు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామిని శివరాజ్ గుప్తా, సర్పంచులు శ్రీనివాస్, లకావత్ కిరణ్ కుమార్, కమిటీ హేమలత రాజలింగం, రజిత, రవి, జ్వాలా, శ్వేతా కిషన్, నీరటి సుధాకర్, రాణి, ఎంపీటీసీ ఏర్పుల చైతన్య, ఎబినేజర్, పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం పరుచురాములు, పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, బండి తిరుపతిరెడ్డి, పండుగ మల్లేశం తోపాటుగా 150 మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల వ్యవసాయాధికారి కార్యాలయం రైతుల ముట్టడి

- వ్యవసాయ అధికారులపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పిఎస్‌లో ఫిర్యాదు
- సమాధానం చెప్పని వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులు అడ్డం పెట్టుకొని పోలీసుల వలయంలో దాక్కున్నారన్న రైతులు
- వ్యవసాయ అధికారి ఏఈవో స్మితను సస్పెండ్ చేయాలంటూ భారీ ఎత్తున రైతుల నినాదాలు



చెన్నారావుపేట, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 వ సంవత్సరంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు గాను జరిగినటువంటి పంట నష్టం కింద ఎకరాకు పదివేలు చొప్పున ప్రభుత్వం ప్రకటించింది కానీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అర్హత ఉండి నష్టపోయిన రైతులకు నష్టపరిహారంలో చోటు దక్కలేదు. సుమారు 600 మంది బాధిత రైతుల తోటి శుక్రవారం ఏఓ ఆఫీస్ తోగరు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది. రైతులు ఆరు కాలం పండించి పంట నష్టం దక్కక లబోదిబో అని రోడ్డుమీద బాధపడుతున్న వ్యవసాయ అధికారులు తీరికగా 12 గంటల తర్వాత కార్యాలయం రావడం జరిగింది. వారి తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం పొందే వరకు పోరాటం చేస్తామని దీక్షకు కూర్చున్నారు ఎంతకు దీక్షను విరమించుకోకున్నప్పటికీ పోలీసులు చేరుకొని వచ్చినటువంటి రైతుల పేర్లు అధికారులను నమోదు చేసుకోమని చెప్పడంతో రైతుల పేర్లు వారి పంట వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదే సమయంలో వ్యవసాయ అధికారులు యాంత్రికరణ పేరుతో మళ్లీ రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి రేట్ల కంటే అధిక రేట్లు చూపిస్తూ అధికారులు కమిషన్ పొందే ప్రయత్నం చేస్తున్నారు, ఇట్టి విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకుపోయి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని కూడా రైతులు హెచ్చరించారు. ఏఈఓ స్మితను సస్పెండ్ చేయాలంటూ రైతులు భారీ ఎత్తున నినాదాలు చేశారు.అదేవిధంగా బాధిత రైతులు వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ లపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం విశేషం. రైతులకు అందించవలసిన చెక్కులను తనతో పాటు ఇంటికి తీసుకపోయినాడు ఏఈఓ సంపత్‌పై కూడా విచారణ చేయమని అధికారులనుఫిర్యాదుచేయడం జరిగింది.

## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటు హక్కు

- 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- ఓటు హక్కు, వినియోగంపై యువత అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మెజిస్ట్రేట్ సిహెచ్ శివలింగయ్య




జనగామ, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి : ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం జనగామ పట్టణం షామీర్‌పేట రోడ్డు లోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ లో ఓటరు నమోదు, ఓటు హక్కు ప్రాముఖ్యత పై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న వారు ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో/ లేదో పరిశీలించుకోవాలని సూచించారు, ఎన్నికల నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ఓటరు నమోదు ఓటు హక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా పాటల రూపంలో ప్రత్యేక వాహనాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలతో కలెక్టర్ ఓటు అవగాహనపై చిట్ చాట్ చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్ కుమార్, జనగామ ఆర్డీఓ మురళీకష్ణ, సాధిక్ ఫౌండేషన్ సాధిక్ అలీ, కళాశాల ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ రజిత, ఏఈఆర్ఓ శేఖర్, విద్యార్థినీ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే అరూరి



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : తెలంగాణలో పేదప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 64 వ డివిజన్ మడికొండకి చెందిన 4 గురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 2 లక్ష 50 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు తెలంగాణ పభ్రుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి యువసేన సేవసమితి ఆధ్వర్యంలో బియ్యం వితరణ



పర్వతగిరి, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : పర్వతగిరి మండలకేంద్రం అల్లూరి కాలనిలో ఉబ్బని వెంకటయ్య ఇటీవల అకాలంగా మతిచెందగా అల్లూరి యువసేన సేవసమితి అధ్యక్షుడు నాగుల రాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కిలోల సన్న బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు మాడుగుల అఖిల్, ప్రధాన కార్యదర్శి చీదురు శంకర్, యూత్ సభ్యులు చెనమాల అనిల్, ఏడెల్లి ప్రదీప్, ముద్దన రాహుల్, చెనమాల శివ, తుంగ పద్వి, పటేల్ శ్రీకాంత్, చెనమామ నరసయ్య, ఉబ్బని రజినీకాంత్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను పెంపొందించుటకు సర్వోదయ కృషి చేస్తుంది

- డాక్టర్ పల్లెపాడు దామోదర్



పరకాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : ఉపాధి అవకాశాలను పెంపొందించుటకు సర్వోదయ కషి చేస్తుందని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం సంస్థ పరకాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంస్థ గత 30 సంవత్సరాల నుండి మహిళలకు, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడానికి ఉచిత వత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. సంస్థ మహిళల నైపుణ్య పెంపుదల, ఆర్థిక ఎదుగుదలే కుటుంబ ఎదుగుదల గా భావిస్తుందని మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్థిక అభివద్ధి సాధించడానికి వడ్డీలేని రుణాలను అందించి, వారి జీవనోపాధుల పెంపుదలకు తోడ్పడుతుందని ఈ సందర్భముగా తెలిపారు. సంస్థ ఇప్పటి వరకు దాదాపు 4000 మంది మహిళలకు, యువతులకు కంప్యూటర్, కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారు స్వయం ఉపాధి పొందేలా కషి చేస్తుందని అన్నారు. సంస్థ శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సమాచారాన్ని మరియు సలహా సూచనలను ఎప్పటికప్పుడు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి 45 మంది శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది.

# తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీ దేశంలోనే బెస్ట్

- పారదర్శకత కోసం ఈ - వేలం ప్రభుత్వానికి ఆదాయంపెంచే ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఖాళీగా ఉన్న 127 పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- లీజులలో ఉండి ఆపరేషన్‌లోలేని గనులను క్రియాశీలకం చేయాలి
- జిల్లాల వారీగా మినరల్ రెవెన్యూ పెంచాలి
- ఎట్టి పరిస్థితిలో అక్రమాలను సహించేదిలేదు
- సమీక్షలో మంత్రి డాక్టర్ మహేందర్ రెడ్డి





తాండూరు, సెప్టెంబర్ 08. మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్న ఇసుక పాలసీ దేశంలోనే బెస్ట్ అని, ఇతర రాష్ట్రాలు అనుసరించే విధంగా ఉన్నాయని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో శుక్రవారం డా. బి.ఆర్. ఆంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, గనుల శాఖ డైరెక్టర్ కాత్యాయని, టీఎస్ ఎండీసీ ఎండీ మల్సూర్, ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో ఆయన గనులు మరియు భూగర్భ శాఖ పనితీరు చర్చించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అమలులో ఉన్న మైనింగ్, క్వారీ లీజులు, రెవెన్యూ వసూలు అంశాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ఎంతవరకు నెరవేరిందని తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల నూతనంగా తీసుకువచ్చిన ఖనిజ బ్లాక్‌ల వేలంలో భాగంగా వేలం వేయడానికి పొందిన పర్యావరణ అనుమతులతో పాటు స్థాపన, ఆపరేషన్ కొరకు పొందిన అనుమతులను గురించి వాకబు చేసి వీటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 2014 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు శాఖ సాధించిన విజయాలు ప్రగతికి తోడ్పాటుగా ఉంటాయని అన్నారు. గనుల శాఖ దేశంలోనే అద్వితీయ ప్రగతి సాధించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2267 కోట్ల ఆదాయ లక్ష్యం నిర్దేశించగా రూ.3884 కోట్లు ఇప్పటి వరకు సమకూరడంపై అభినందిస్తూ మరింత పటిష్టంగా పనిచేసి లక్ష్యాలను సాదించాలని చెప్పారు. గనులు, చిన్న తరహా మైనింగ్ లీజ్ లపై ఇంకనూ మంచి విధానం అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజానికానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అవసరమైన ఇసుకను సరసమైన ధరలకు అందించాలని అధికారులకు సూచించారు. గనుల శాఖలో ఖాళీగా ఉన్న 127 పోస్టుల భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారి దృష్టికి తెస్తామని తెలిపారు. సాంకేతికతను అనుసంధానం చేసి గనులు,భూగర్భ వనరుల శాఖను మరింత బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని వివరించారు. గనుల నిర్వహణలో పారదర్శకత కోసం ఇసుకను ఆన్లైన్ విధానం ద్వారా అమ్మేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ఉన్నాయని వాటిని మరింత మెరుగైన విధంగా అమలు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో అక్రమాలను సహించేది లేదని స్పష్టం చేశారు. టీఎస్ఎండిసి సంస్థ దేశంలో పలు అవార్డులను తెచ్చుకోవడం అభినందనీయమని కొనియాడారు.రాష్ట్రంలో 101 రీచ్ ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తున్నామని, 400 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నామని వెల్లడించారు. పట్టా భూముల్లో ఉన్న ఇసుక తదితరాల తవ్వకాలకు అనుమతులు వేగవంతం చేసేందుకు అన్ని జిల్లా కలెక్టర్లకు లేఖలు వ్రాయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం అన్నీ జిల్లాలలో ఇసుక కొరత లేకుండా లభ్యత ఉండాలని ఆదేశించారు. టీఎస్ఎండీసీ సాధ్యమైనంత ఎక్కువ ఇసుక రీచులు ఆపరేషన్‌లో తేవాలని సూచించారు. ఇసుక రీచ్లు అందుబాటులో లేని జిల్లాలపై ఎక్కువ దృష్టిని పెట్టాలని తెలియజేశారు. ప్రభుత్వానికి మరింత ఆదాయాన్ని పెంచాలని తెలియజేశారు. సమీక్షలో ఆయా జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో నేడు మంత్రి మహేందర్ రెడ్డి పర్యటన



వికారాబాద్, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి : ఈనెల 9న (శనివారం) రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనులు, భూగర్భ వన రుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పక్కాగా చే పట్టాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న 309 మంది కార్య దర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు అందజేయనున్నట్లు అలాగే పంచా యతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో వికారాబాద్ మరియు తాండూర్‌లో సబ్ డివిజన్ కార్యాలయాలను మంత్రి ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలియజేశారు. అధికారులు తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వికారాబాద్, సెప్టెంబర్ 08, మనం ప్రతినిధి: సెప్టెంబర్ 9, 2023 తేదీన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్, నిర్వహించడం జరుగుతుదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, కె. సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతున్నందున కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సదినాలు చేసుకొని, రాజీపడదగ్గ కేసులు ఉన్నవారు తమ కేసులను పరిష్కరించుకోవచ్చని, ఇందులో క్రిమినల్ కేసులలో కక్షిదారులు వారి కేసులను రాజీ చేసుకోవాలి అనుకునే వాళ్ళు, అలాగే సివిల్ అనగా భూముల కేసులు, కుటుంబ తగాదా కేసులు కూడా ఈ లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజమార్గము ద్వారా రాజిచేసుకోవాలనుకున్న వారు జాతీయ న్యాయసేవ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోకదాలత్‌లో రాజికుదుర్చుకునే అవకాశము ఉన్నదని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చేర్మెన్ కె సుదర్శన్ తెలిపారు.

## డాక్టరేట్ పొందిన కృష్ణయ్యకు సన్మానం



పరిగి, సెప్టెంబర్ 08. మనం న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగంలోడాక్టరేట్ పొందిన పరిగి మండలం రావులపల్లి గ్రామనికి చెందిన కృష్ణయ్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఘనంగా సన్మానించారు కృష్ణయ్య పరిపాలన విభాగంలో పరిశోధన చేసి డాక్టర్ పొందడం ఎంతో అభినందనీయమని భవిష్యత్తులో మరెన్నో పరిశోధనలు చేసి పేరు ప్రఖ్యాతులు సాధించాలన్నారు

## ఘనంగా బ్రిలియంట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



బషీరాబాద్, సెప్టెంబర్ 08. మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్‌లో శుక్రవారం రోజు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఉపాధ్యాయులు రాజు కులకర్ణి శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేశాదరణతో చేసి ముత్యాల గీతాలు అందర్నీ అలరించాయి కృష్ణుడు గోపికలతో కలిసి రకరకాల నృత్యాలు గీతాలు కొంటె పనులు చిలిపి చేస్తా లందరిని సంతోషపరిచాయి. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హిందూ సాంప్రదాయంగా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు విద్యార్థి తల్లిదండ్రులు చక్కగా తయారుచేసి పంపించడం జరుగుతుంది కృష్ణుని జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టిన రోజు అనంత ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో శాంతియుతంగా సంపూర్ణ సంక్షేమాలతో సమర్థవంతమైన పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, సెప్టెంబర్ 08. మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో, తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 100% సబ్సిడీతో ముస్లిం మైనార్టీలకు మంజూరైన లక్ష రూపాయల చెక్కులు 65 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా సార్వభౌమత్వంతో శాంతియుతంగా సంపూర్ణ సంక్షేమాలతో సమర్థవంతమైన ప్రజాపరిపాలన కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపై అబద్ధపు విష ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ



ఎల్బీనగర్, సెప్టెంబర్ 08. (మనం న్యూస్) : మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై అబద్ధపు విష ప్రచారాలు చేస్తే సహించేదిలేదు అని మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిలు మూరుకుంట్ల అరవింద్ శర్మ, బేర బాలకిషన్ లు అన్నారు. భారత్ జూడో యాత్ర సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా సరూర్నగర్ నుండి ఆర్కే పురంలోని ఎన్టీఆర్ నగర్ వరకు చేసిన పాదయాత్రలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. శుక్రవారం ఆర్కే పురంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ శర్మ మాట్లాడుతూ అవగాహన లేకుండా మధు యాష్కీ మాట్లాడారు అని అన్నారు. కల్ల బొల్లి మాటలు చెప్తే వినే పరిస్థితిలో ప్రజలులేరు అన్నారు. ఫ్లై ఓవర్‌లు, స్కై ఓవర్‌లు నిర్మించి దేశం అబ్బుర పోయేలా అభివృద్ధి చేశాం అని తెలిపారు. దమ్ము, ధైర్యం ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలీ అని అన్నారు. కోట్లాది నిధులతో మహేశ్వరం నియోజకవర్గంలో అర్బన్ డెవప్మెంట్, పార్కులు, మెడికల్ కాలేజ్,డిగ్రీ కళాశాలలు, మోడల్, గురుకుల పాఠశాలలు, తుక్కుగుడాలో ఐటీ కంపెనీ (ఫ్యాక్స్ కాన్, అమోజాన్,) ఫార్మసిటీ లాంటి పెద్ద కంపెనీలులను తీసుకోవచ్చు ఎంతోమందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు ప్రజల కోసం ,అభివృద్ధి కోసం పార్టీ మారారు అన్నారు. వంద పడకల ఆసుపత్రిని ఆసుపత్రి నీ తీసుకు రావడం జరిగింది అన్నారు. అభివృద్ధి బిజెపి కాంగ్రెస్ నాయకులకు కనబడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు.సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ హామీలు నీటి ముటలే అని అన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు అవాక్కులు, చవాకులు మానుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుబ్బాక శేఖర్, గొడుగు శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్,పాషా, మైసయ, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి లాగానే ఉన్నాయి

- ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 08. (మనం న్యూస్): చైతన్యపురి డివిజన్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడి లాగానే సమస్యలు ఉన్నాయని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా చైతన్యపురిలోని వికాస్ నగర్, దుర్గా నగర్, ద్వారకాపురం, గణేష్ పురి కాలనీ, మున్సిపల్ కాలనీ, హనుమాన్ నగర్, ప్రభాత్ నగర్, మారుతి నగర్ మీదుగా సత్యా నగర్ గాంధీ విగ్రహం వరకు చేపట్టారు. యాత్రలో భాగంగా కాలనీవాసులను, ప్రజలను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా కాలనీ సమస్యలు దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక నెలలుగా వికాస్ నగర్‌లో డ్రైనేజీ సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అని అన్నారు. చాలామందికి వితంతు వృద్ధాప్య పెన్షన్స్ అందక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. తేలకపాటి వర్షాలు పడగానే మున్సిపల్ కాలనీ, వికాస్ నగర్ వరద ముంపుకు గురవుతున్నాయని తెలిపారు. డివిజన్‌లో గంజాయి విక్రయిస్తున్న యువకులు, స్థానిక మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై మండిపడ్డారు.అనేక సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి అని ఉత్త మాటలు చెప్పే సుధీర్ రెడ్డిని, ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి, రానున్న రోజుల్లో ప్రతి సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ అధ్యక్షులు కుక్కునూరు శశిధర్ రెడ్డి, యువ నాయకులు ఎరమల రాంరెడ్డి, యశ్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, సతీష్ రెడ్డి, పృధ్వీరాజ్,శ్యామల్,రెడ్డి మైనార్టీ నాయకులు,అక్రమ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవం

- మూడు రోజులపాటు కొనసాగనున్న పూజా కార్యక్రమాలు
- విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎఏంసి చైర్మన్ విట్టల్ నాయక్ భక్తులు



తాండూరు. సెప్టెంబర్ 08. మనం న్యూస్; తాండూరు పట్టణంలో వెలిసిన శ్రీ కట్ట మైసమ్మ విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం అంగరంగా వైభవంగా కొనసాగింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం పాత కుంట ఆదర్శనగర్‌లో వెలసిన శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం పున ప్రతిష్ట ఆలయ ప్రధానార్చకులు శివశ్రీ జంగం చంద్రకాంత్ స్వామి వైదిక అలంకరణ విభూషితరత్న మరియు వారి శిష్య బృందము ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా ఉదయం పట్టణంలోని శ్రీలక్ష్మి థియేటర్ సమీపంలోని శ్రీ తుల్జా భవాని మాత దేవాలయం నుండి అమ్మవారి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయం వరకు పోతురాజు విన్యాసాలు ఆటపాటలతో కనుల పండుగగా జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ చైర్మన్ విటల్ నాయక్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. దేవాలయంలో శ్రీ కట్ట మైసమ్మ విగ్రహం కలశం సింహం నాగులు బలిపీఠం 25 కేజీల గంట విరాళాల దాతలు నరేష్ గోనిలకంఠం రాములు సంధ్య భార్గవి లక్ష్మి సుధాకర్ అంజిలయ్య గిర్జాపురం మైక్ సెట్ దాత గౌతమ్ కుమార్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటు కార్యక్రమాలు 8 9 10 మూడు రోజులపాటు జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కావున పట్టణ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్యవిట్టల్ నాయక్ గారు (మార్కెట్ కమిటి చైర్మన్)అధ్యక్షులు జె. సుధాకర్ ఉపాధ్యక్షులు కె. వేణు గోపాల్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ గారు (మెకానిక్), కార్యదర్శి కె. కృష్ణ, కోశాధికారి, రాముల,ముఖ్య సలహాదారులు నల్ల పాపయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, పట్నం రమేష్ శ్రీ యం. రాజేష్, కె.నర్సింలు, బెజ్జురమేష్ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో చెలగాటమాడుతున్న ఆర్టీసీ అధికారులు

- చెంగల్ పర్వతాపూర్ గ్రామాలకు బస్సులు నడపడంలో దోబూచులాట



తాండూరు, సెప్టెంబర్ 08. మనం న్యూస్; తాండూర్ మండలం చెంగోల్, పరాతాపూర్ గ్రామాలకు బస్సుల సౌకర్యంలేక విద్యార్థులు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులతో ఆర్టీసీ అధికారులు చెలగాటం ఆడుతున్నారు. ప్రతి గ్రామా నికి బస్సు సౌకర్యం కల్పించాలని తాండూర్ ఎమ్మెల్యే హైలెట్ రోహిత్ రెడ్డి అధికారులను ఆదేశించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికే తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి విద్యార్థుల బస్సుల వాసుల కోసం 5 లక్షలు స్వయంగా చెల్లించారు. అయితే ఆర్టీసీ అధికారులు ఆయా గ్రామాలకు బస్సులు నడిపించకపోవడంతో విద్యార్థులు ప్రజలు కాలినడకతో రాకపోకలు చేస్తూ ఇబ్బందులకు గురవు తున్నారు. బస్సులు నడపకపోవడం కారణంగా సుమారుగా ఐదు కిలోమీ టర్ల దూరం నుంచి నడిచి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చెంగోల్ పర్వతపూర్ గ్రామాలకు వెంటనే బస్సులు నడిపించాలని ఆర్టీసీ డిఎం సమతకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కన్వీనర్ వెంకటేష్ విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. బస్సులు నడి పించడంలో దోబూచులాడుతూ నిర్లక్ష్యం వహిస్తు న్న ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులతో కలిసి చెంగో ల్ గ్రామస్తులు పోచప్ప, శేఖర్, రంగప్ప ,శివరాజ్, ఎల్లప్ప , తదితరులు డిమాండ్ చేశారు.

## యాకుత్‌పురాలో దళితులకు అవకాశం ఇవ్వాలి



ఎల్బీనగర్ సెప్టెంబర్ 08. (మనం న్యూస్) : గత 15 ఏళ్లుగా కూర్మగూడ ఎస్సీ మోర్చా సభ్యులు బీజేపీతో కలిసి పనిచేస్తున్నారు, కానీ పార్టీలో ఎస్సీ కార్యకర్తలకు ఎమ్మెల్యే లేదా కార్పొరేటర్ అభ్యర్థిగా గుర్తింపు లేదు, ఈ విషయాన్ని లోతుగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని పార్టీని అభ్యర్థిస్తు, ఈసారి పార్టీలో దళితులకు గుర్తింపు పొందుతామని ఆశిస్తు. ఈరోజు భాగ్య నగర్ జిల్లా కుర్మగూడ నుండి జనపాల మదు(లల్లు) ఖిఇ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ యాకుత్పురా అసెంబ్లీ అభ్యర్థి (అస్పరెంట్గా) ఆఒక్క రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు ఫారమ్ను సమర్పించారు. కార్యక్రమంలో డివిజన్ సభ్యులు రీటా నాగరాజు ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగిల గౌతమ్, ఎస్సి మోర్చా కూర్మగూడ అధ్యక్షుడు దర్శనం ప్రదీప్ పాల్గొన్నారు.

## నాగోల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 08. (మనం న్యూస్): నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు' మాజీ పర్యాటక శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాగోల్‌లో సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని నిర్వాకులను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని దైవచింతన కలిగి ఉంటే ప్రతి పనిలో విజయం సాధించవచ్చని శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు

## గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలి

- సిపి డిఎస్ చౌహన్



ఎల్బీనగర్, సెప్టెంబర్ 08. (మనం న్యూస్ ): గణేష్ చతుర్థి సందర్భంగా గణేష్ నవరాత్రుల అనంతరం నిర్వహించబోయే గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని రాచకొండ సిపి డిఎస్ చౌహన్ అధికారులకు సూచించారు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సరూర్నగర్ చెరువును మున్సి పల్ అధికారులతోటి సందర్శించారు అనంతరం సిపి మాట్లా డుతూ భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జనం జరిగే చోటటెంట్లు విద్యుత్ లైట్లు నిర్మించాలని మంచినీటి సౌకర్యం మొబైల్ టాయిలెట్లు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికా రులను సిపి కోరారు.

# ఘనంగా దండు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

- సతి సమేతంగా పాల్గొని హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దంపతులు
- ఆలయ పరిసరాలలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ
- జై మైసమ్మ అంటు శిఖరానికి కుంభాభిషేకం
- భక్త జనంతో కిటకిటలాడిన నిమ్మికల్ దేవాలయ ప్రాంగణం





సూర్యాపేట, సెప్టెంబర్ 08. మనం ప్రతినిధి: ఆత్మకూర్ ఎస్ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించి రూ. కోటి తో నిర్మితమైన దండుమైసమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డిసునీత దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మృగశిర నక్షత్ర యుక్త తుల లగ్న పుష్కారాంశ ముహూర్తాన ఉ. 10:30 ని. యంత్ర ప్రతిష్ట దేవి విగ్రహ శిఖర బలిపీఠ పోతురాజు మూర్తుల ప్రతిష్టాపన మంత్రి కుటుంబ సభ్యుల చేతులమీదుగా వేద పండితులు అర్చక బృంధం మంత్రోచ్ఛరణ మధ్య కన్నుల పండుగగా సాగింది. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన వేలాది మంది అమ్మవారి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆ ప్రాంతమంత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జై మైసమ్మ, జై జగదాంబ మాత అనే నినాదాలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకిరించాయి. క్రేన్ మోరాయించడంతో, సంట్రింగ్ కర్రలతో సహాయంతో శిఖరభాగానికి చేరుకున్న మంత్రి దంపతులు, కుమారుడు వేమన్, కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి అమ్మవారిని జపిస్తు పరవర్శించి పోయారు. 5 గంటలపాటు ఆలయ ప్రతిష్టవేడుకల్లో పాల్గొని అమ్మవారి తొలిపూజలు చేసిన మంత్రి దంపతులు హారతిని తీసుకుని, దీంతోపాటుగా అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అమ్మవారి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రహదారివెంట నిత్యం వెళ్లే వాహనదారులకు ప్రమాదాల బారిన పడకుండా తన చల్లని చూపుతో కాపాడుకుంటున్న దండు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని ఆకాంక్షించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టమహోత్సవం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలలో పాలుపంచుకున్న అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ దంపతులు, జడ్పీవైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి మర్ల స్వర్ణలత, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, నాయకులు ప్రసాద్, మారిపెద్ది శ్రీను, ప్రదీప్‌రెడ్డి, సతీష్, ఉపేందర్, శంకర్, సైదులు, కృష్ణయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేక్షకాదరణ పొందుతున్న నిండు నూరేళ్ల సావాసం, జగద్ధాత్రి




సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 08. మనం న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రేక్షకులకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచుతు విజయపథంలో ముందుకుసాగుతున్న జీ తెలుగు చానెల్‌లో ఇటివల ప్రారంభమైన నిండు నూరేళ్ల సావాసం, జగద్ధాత్రి దారావాహిక వీక్షకుల నుండి విశేషమైన స్పందన లభిస్తోందని జీ తెలుగు చానెల్ యాజమాన్యం శుక్రవారం ఒకప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నిండునూరేళ్ల సావాసం దారవాహిక ప్రేమ ఆప్యాయతల మధ్య సాగుతూ రోజురోజుకు సరికొత్తగా ఆసక్తి కరంగా మలుపులు తిరుగుతూ ఆకట్టుకోంటుందని, అమర్, అరుంధతి, భాగమతి, మనోహరి విలన్ పాత్రలలో వీక్షకులను వీపరీతంగా ఆకుట్టుకుంటుందని, అదే స్థాయిలో జగద్ధాత్రి సీరియల్‌కు కూడా ప్రేక్షకుల నుండి అనూహ్యస్పందనతో విజయవంతంగా కొనసాగుతుందని, ప్రోమో, టైటిల్ సాంగ్ విడుదల చేసిన నాటి నుండే ఎంతో ఆకట్టుకుందని, అన్నపూర్ణలా చల్లని దీవెనలు అందించే ఆది పరాశక్తిలా జగద్ధాత్రి తన వారిపట్ల ప్రేమగా మసులుతూ, అమాయకంగా ఉంటునే ఐపిఎస్‌గా నేరస్థుల అంతుచుస్తుందని, కౌశిక్ కుటుంబ సభ్యుల అసలు స్వరూపాన్ని తెలుసుకుంటుందా అనేది చూడాలంటే సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఈ రెండు దారవాహికలు 7:00 నుండి 8:00 గంటల మధ్య వస్తున్నాయని తెలిపారు.

## మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమం

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 08. మనం న్యూస్: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 14,16,19,20,27వ వార్డులలో భారత దేశం కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి ఇంట్లో నుండి స్థూపం కోసం మట్టిని ఆ పార్టీ నాయకులు సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు అబిద్, పగిళ్ల సుమీల, కట్కూరి కార్తిక్‌రెడ్డి, సలిగంటి వీరేంద్ర, సైదులు, పరిపూర్ణ చారి, శివ, నాగరాజు, రవివర్మ, క్రాంతిరెడ్డి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కారణాలకే యువత అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు



సూర్యాపేట, సెప్టెంబర్ 08. మనం ప్రతినిధి: చిన్న చిన్న కారణాలకే నేటి యువత అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, క్రీడలపై ఆసక్తిని పెంచుకోవడం వలన మానసిక, శారీరక దృఢత్వం అలవడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌జీఎం క్రికెట్ అకాడమీ మైదానంలో క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓడిపోతే నిరుత్సాహపడకుండా, గెలుపొందితే గర్వంతో పొంగిపోవద్దని, స్నేహపూర్వకమైన ఆటలను ఆడాలని సూచించారు. అనంతరం కొంతసేపు ఆయన క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని వెంకట నారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, జీవన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సంతోష్, ఇంచార్జ్ వీరబాబు,సైదులు,ఆశోక్, గణేష్, పాల్గొన్నారు.

## బదిలీలు చేపట్టాలని ప్లకార్డులతో నిరసన

నడిగుడెం, సెప్టెంబర్ 08. మనం న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ అధ్యాపకులను వెంటనే బదిలీ చేయాలని శుక్రవారం మండల ప్రభుత్వ కళాశాలలోని అధ్యాపకులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ. వెంటనే బదిలీల ప్రక్రీయ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, అధ్యాపకులు శ్రీధర్,కృష్ణ, ఈశ్వర్, వెంకటేశ్వ్రరావు, వీరన్న, మదార్, రంజీత, ఉపేందర్, వెంకటచారి, అన్వేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారుడికి దళితబంధు చేరాలి



తిరుమలగిరి సెప్టెంబర్ 08, మనం న్యూస్: మండల పరిధిలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ అన్నారు. శుక్రవారంవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. నియోజకవర్గంలో మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారని, గతంలో 2223 కుటుంబాలకు దళిత బంధు పథకం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్లు చేసినట్లు తెలిపారు. అర్హత ఉండి దళిత బంధు అందక ఎంపిక కానివారికి రెండో విడుతలో చేసుకోలేదో వారినుండి ధరఖాస్తులను కోరారు. ఈ ప్రక్రీయ పారదర్శకంగా లేకుండా గోప్యంగా జరిగిందని పేర్కొన్నారు. ఉన్న నిబంధనలను పరిగణలోకి తీసుకోకుండా ఇప్పుడు వివాహం కాని యువతి యువలకు కూడా దళిత బంధు లీస్టులో చేర్చుకున్నారని, దీంతో నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. అర్హులైనవారందరికి న్యాయం చేయాలని లేకుంటే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దళితుల కోసం పోరాటం చేస్తామ ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రోడ్డు ఎక్కిన అన్నదాత



పెన్‌పహాడ్, సెప్టెంబర్ 08. (మనం న్యూస్): జిల్లా వ్యాప్తంగా ఎరువుల కోరతలేదు అందుబాటులో తగినన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయి రైతు సేవ కేంద్రంలో, పీఏసీఎస్‌లో అందుబాటులో ఉంచాం అంటూ అధికారులు పదే పదే చెపుతున్న ఆచరణలో అన్నదాతకు ఎరువుల కోసం కష్టలు తప్పడం లేదు రోజుల తరబడి వేచి చూసిన ఎరువులు అందుతాయో లేదో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రైతుకు కేవలం రెండు బస్తాలు కూడా ఇచ్చే పరిస్థితిలో అధికారులు లేరని పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులు యూరియా కోసం రైతులు రోజుల తరబడి వేచి చూసిన దొరకడం లేదు. దీనితో విసుకు చెందిన రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతును రాజును చేసాను అని గొప్పలు చెప్పడం కాదు నేరుగా వచ్చి రైతులు పడుతున్న కష్టలు తెలుసుకోవాలన్నారు. ఇంత వరకు యూరియా కొరత లేదు అని ప్రకటనలు చేస్తున్నారు. తప్ప క్షేత్రస్థాయిలో అసలు అయిన రైతులకు సమయానికి యూరియా అందడం లేదంటున్నారు. అధికార పార్టీ నాయకులకు అధికారులు కావాల్సిన అంత యూరియాను ఇవ్వడంతో పాటు బ్లాక్ అమ్మడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎరువులు సకాలంలో అందే విధంగా చూడాలని వాపోతున్నారు. దీనితో పాటు పోలీసులు జోక్యంతో రైతులు ఆందోళన విరమించారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి




నేరేడుచర్ల/పాలకీడు, సెప్టెంబర్ 08, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత 30సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలోనే రూ. 3500కోట్లతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల మండల పరిష్యత్ కార్యాలయంలో శుక్రవాం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ. రానున్న రోజులలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక కారిడార్ గా



తీర్చిదిద్ది నిరుద్యోగ యువతియువకులకు ఉద్యోగ్య ఉపాధి అవకాశాలు కల్పిస్తామని దీనికై ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశోధనాత్మకంగా పెద్ద పరిశ్రమలతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కమళ్ళ జ్యోతి భిక్షం, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీడీవో శంకరయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అ. దికారులు పాల్గొన్నారు. పాలకీడులో. మండలపరిధిలోని జాన్‌పహాడ్ దర్గాను శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దర్శించుకున్నారు. దర్గా అధికారులు, ముజావర్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఘన సన్మానం చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మొక్కలు చెల్లించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు




హుజూర్‌నగర్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: దేశంలో జమిలి ఎన్నికలు తీసువచ్చి ప్రజాస్వామిక వ్యవస్థస్థానంలో నియంతృత్వ పాశవిక వ్యవస్థను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చే కుట్రలో భాగమే జమిలి ఎన్నికలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు అన్నారు. శుక్రవారం నిర్వహించిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. రోజురోజుకు నియంతృత్వ విధానాల ద్వారా బీజేపీ ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరిస్తుందని, బీజేపీ మనువాద, కార్పొరేట్ ఎజెండాను అమలు చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ 2వసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ఘోరంఆ వైఫల్యం చెందిందని విమర్శించారు. 2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేశారు తప్ప నేటికి కూడా అమలు చేయలేదన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, చందాల భిక్షం, ఖాసీం, వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ మార్గదర్శకాల అవగాహన



సూర్యాపేట, సెప్టెంబర్ 08. మనం ప్రతినిధి: జిల్లాలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో కేరీయర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శంకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వేరిజాన్ కంపేనీ నిర్మాణ సంస్థకు అందించిన వాహనం ద్వారా జిల్లాలో ఈ నెల 10 వరకు 9వ తరగతి నుండి డీగ్రీ వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాఖ పర్యవేక్షకులు అంజద్, సిబ్బంది నిర్మాణ్ సంస్థ సీనియర్ కౌన్సిలర్ కలింగ, సాయిబాబా, ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



తుంగతుర్తి, సెప్టెంబర్ 08. మనం న్యూస్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జాన్సీరెడ్డి అన్నారు. ఇటివల వెలివడిన రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల ఫలితాలలో వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 13 మంది ఎంపికైన సందర్భంతో పాటు, ఇదే పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన హె చ్ఎం వెంకటరామ నర్సయ, మల్లెపాక రవీందర్‌లను ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ. కన్పించే దైవంగా ఎంతో మంది సామాన్యులను గొప్పవ్యక్తులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామీణ పంతుళదేనని కొనియాడారు. నవసమాజం నిర్మాణంలో వీరి పాత్ర కీలమని అన్నారు. విద్యతో పాటు క్రీడల్లో తర్ఫీధు ఇచ్చి స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపిక కావడంలో వీరి కృషి అభినందనీయమని తెలిపారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లింగయ్య, వెంకన్న, అంబేద్కర్, రవీందర్, శ్రీను, లక్ష్మీనారాయణ, రాజయ్య, సాయిలు, యాకయ్య, అంజయ్య, మల్లేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, జ్యోతి, ఆంజనేయులు, రమాదేవి, వెంకన్న, మంజుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి



సూర్యాపేట, సెప్టెంబర్ 08. మనం ప్రతినిధి: జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించడంతో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ శుక్రవారం పోలీస్ కార్యాలయంలో వారు ఎస్పీని మార్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయని, విధులలో ప్రజల మన్నన్ననలను పొంది మంచిగుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. పదోన్నతి పొందిన వారిలో బుచ్చయ్య (అర్వపల్లి), శ్రీనివాసులు (సూర్యాపేటటౌన్), రవి(సూర్యాపేటటౌన్), రాంబాబు (కోదాడటౌన్), కృష్ణయ్య (పెన్‌పహాడ్), శ్రీనివాస్ (అనంతగిరి), సుదీర్ (మోతే), సైదులు (సూర్యాపేటటౌన్), గురులింగయ్య (మోతే), శ్రీనివాస్ (మద్దిరాల), బాబర్‌అలీ (తుంగతుర్తి), శ్రీనివాస్‌రెడ్డి(నడిగుడెం)లు ఉన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన బిఆర్ఎస్ యువజన నాయకులు




తిరుమలగిరి, సెప్టెంబర్ 08. మనం న్యూస్: పట్టణంలోని నందపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు, స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్‌ను శుక్రవారం ఆయన నివాసంలో మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నుండిమూడవ సారిగా అభ్యర్థిగా సిఎంకేసిఆర్ ఎంపిక చేసిన కిషోర్‌కూమార్‌ను శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో కుల, మత బేదాలు లేకుండా అభివృద్ధిపనులను చేసినందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలు అందిస్తున్న గాదరి కిషోర్‌కుమార్ మూడవసారికూడా విజయం సాధించడం ఖాయమని దీమ వ్యక్తం చేశారు. శుభకాంక్షలు తెలిపినవారిలో కొమ్ము ప్రవీణ్, వెంకన్న, ఉపేందర్, సందీప్, ప్రశాంత్, రవీందర్, గణేష్, సంజయ్, ప్రశాంత్, నవీన్, పవన్, సతీష్, అజయ్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి

- విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పనిసరి
- సామాజిక మాధ్యమాల్లో పుకార్ల ప్రచారంపై గట్టి నిఘా
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, సెప్టెంబర్ 08, (మనం ప్రతినిధి): ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డీసీపీ వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని గణేష్ మండలాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్, మండలి నిర్వాహుకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ్ కమిటి సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని, గణేష్ ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు, అందుబాటులో పెటు



కోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.

### గణేష్ ఉత్సవాల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత

### డీసీపీ వైభవ్ గైక్వాడ్

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణ, గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసామని పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. వైభోవపేతంగా జరిగే గణేష్ ఉత్సవాల సందర్భంగా కొందరు అసాంఘిక శక్తులు కల్లోలం సృష్టించేందుకు యత్నిస్తారని, దీని పట్ల అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ అన్నారు. పుకార్లు ప్రచారం కాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, సామాజిక మాధ్యమాల మానిటరింగ్ సెల్ నెలకొల్పామని, అల్లర్లు సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీసీపీ తెలిపారు.

### ప్రణాళిక బద్దంగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

గణేష్ నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికబద్ధంగా చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అన్నారు. గణేష్ నిమజ్జనానికి మంచినీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలన్నారు. గణేష్ నవరాత్రులు ముగింపు నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.

నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్‌ఏయిడ్‌కిట్స్‌తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిలా వైద్యాధికారి చర్య లు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో ఆర్డీవోలు మధుమోహన్, హనుమా నాయక్, ఏసీపీలు, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి




మంచిర్యాల, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలకోరుతూ స్థానిక 31 వార్డులో శుక్రవారం ప్రత్యేక వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్ విమల, కౌన్సిలర్ సురేష్ బల్దావ మాట్లాడుతూ 18 సంవత్సరాలునిండిన వారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందడానికి అర్హులని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కో రారు. 80 ఏళ్ళు పైబడినవారు వారు పోస్టల్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఇంటి వద్దనే నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగడి వాడి టీచర్ ఆకులలావణ్య, ఐ కే.పి నజ్రీన్, వార్డ్ అధ్యక్షుడు ఎం.డి.అహ్మద్ బాయ్, ఏ.సత్తయ్య, డ్వాక్ర గ్రూప్ మహిళలు, అధిక సంఖ్యలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఎఎన్ఎంల దీక్ష పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- కాంగ్రెస్ నేత రమ్యారావు




కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 08, (మనంన్యూస్): ఎఎన్ఎంలు చేపట్టిన దీక్ష పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని కాంగ్రెస్ నేత రేగులపాటి రమ్యారావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఎఎన్ఎంలు నిర్వహిస్తోన్న నిరవధిక దీక్ష శిబిరాన్ని ఆమె శుక్రవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా ఎఎన్ఎంలు నిరవధికంగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన వారి సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఉద్యోగాల్లో రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు గౌడ్, బిసి సెల్ నగర ప్రధాన కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఓటర్ల అవగాహన సైక్లింగ్ ర్యాలీ



కరీంనగర్, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీన సైక్లింగ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చెర్మన్ నరేందర్ రెడ్డి, కెప్టెన్. బి.మధుసుదన్ రెడ్డిలు తెలిపారు. స్థానిక వావిలాలాపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓట్లు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. చాలా మంది ఓటర్లుగా నమోదు అయినప్పటికి ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఓటరుగా నమోదు చేసుకున్న వారిని ఉత్తేజ పరచడంతో పాటు వారిలో విశ్వాసం నింపడానికి ఆసక్తి గల ఓటర్లందరు ఈ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ క్రార్యక్రమంలో అసోసియేషన్ భాద్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాడు తండ్రి, నేడు తల్లి మృతి

- అనాథలుగా మారిన కుమార్తెలు



శంకరపట్నం, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): ఎగతంలో తండ్రి, ఇప్పుడు తల్లి మరణించి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మిగిలారు. శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన కనకం సంపత్ స్వరూప అనే దంపతులకు ముగ్గురు కుమార్తెలు. గతంలో అనారోగ్యానికి గురై ఆ పిల్లల తండ్రి మృతిచెందగా తల్లి స్వరూప కూలినాలి చేసి తన ముగ్గురు బిడ్డలను సాకింది. పెద్ద కుమార్తెకు వివాహం కాగా అక్షిత, అస్మిత మరో ఇద్దరూ కుమార్తెలు తల్లి స్వరూపతోనే ఉండేవారు. ఇప్పుడు ఆమె కూడా మృతిచెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు. ప్రభుత్వం, నాయకులు స్పందించి ఆ ఆడపిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రుతుస్రావ పరిశుభ్రతపై కిశోర బాలికల్లో అవగాహన పెంచాలి




కరీంనగర్, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): కిషోర బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించేందుకు రుతుస్రావ పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పిలుపునిచ్చారు. యూనిసెఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 75 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల మహిళా ఉపాధ్యాయులకు, స్వశక్తి కాలేజీలో రుతుస్రావ పరిశుభ్రత – ఆవశ్యకత, ఆరోగ్య, ఆహారపు అలవాట్లు తదితరాంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీలత, సరస్వతిలు మాట్లాడుతూ ఆడపిల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఎదిగితేనే భవిష్యత్తు బంగారంలా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్ స్వామి వీడియోలు, ప్రజెంటేషన్లు, ఆనిమేషన్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా ఆతహార్, జిల్లా ఫ్లోరోసిస్ కార్యక్రమ అధికారి డాక్టర్ శిల్పారెడ్డిలు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆడపిల్ల ఎదుగుతున్న క్రమం, రుతుస్రావ సమయంలో ఇబ్బందులు, పరిశుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. జిల్లా సంక్షేమ కార్యాలయ జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలకు భేటీ బచావో – బేటి పడావో ద్వారా 38, వారధి ద్వారా 25 రుతుస్రావ వ్యర్థాల భస్మీకరణ యంత్రాలు సరఫరా చేసినట్లు తెలిపారు. వాటిని తప్పనిసరిగా అందుబాటులోకి తేవాలని సూచించారు. పిల్లలు వాడిన ప్యాడ్స్ ని సురక్షితంగా తొలగించేందుకు ఈ యంత్రాలను ఉపయోగించుకోవాలని తెలుపుతూ, యంత్రం వినియోగంపై అవగాహన కల్పించారు. ఎస్‌బిఎం జిల్లా సమన్వయకర్త రమేష్ మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల్లో స్వచ్ఛభారత్ – యూనిసెఫ్ సమన్వయంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ కిశోర బాలికల్లో అవగాహనతో పాటు, పారిశుధ్య పనుల నిర్వహణలో 'స్వచ్ఛభారత్' పరంగా తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ ఫ్లోరోసిస్ వ్యాధి కారకాలు, జాగ్రత్తలు, పాటించవలసిన పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఎం వేణుప్రసాద్, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, వెంకటేష్, డిడబ్ల్యుఓ సిబ్బంది రోహిణి, వసుంధర, ఉపాధ్యాయులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే మౌనం విడాలి

- డబుల్ బెడ్‌రూంల మంజూరు కోసం ధర్నా..
- రాష్ట్ర ప్రభుత్వం 9ఏళ్లుగా ఇచ్చిన హామీ ఏమాయే..
- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ధ్వజం



పెద్దపల్లి, సెప్టెంబర్ 08, (మనం ప్రతినిధి) : డబుల్ బెడ్‌రూం ఇండ్లపై రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మౌనం వీడాలని జూలపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు డబుల్ బెడ్‌రూం ఇండ్ల దరఖాస్తు దారులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. డబుల్ బెడ్‌రూం దరఖాస్తుదారులతో కలిసి తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం వివిధ గ్రామాల పేద ప్రజల నుండి స్వీకరించిన 800పై చిలుకు దరఖాస్తులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9ఏళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం లబ్దిదారుల పడిగాపులు కాస్తున్నారని, ఇంక వారి ఆశలు ఫలించలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ గత ఎన్నికల హామీలలో డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక వారు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయానని అన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్లు నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేస్తానని మరియు దళిత గిరిజనులకు రూ.6లక్షలతో పాటు ఇంటి నిర్మాణానికి స్థలం అందిస్తామని విజయరమణారావు ప్రజలందరికి భరోసాఇచ్చారు. ఈకార్యక్రమంలో జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బొజ్జ శ్రీనివాస్, పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య, అంతటి అన్నయ్యగౌడ్, జడ్పిటీసీ మినుపాల ప్రకాశ్‌రావు, దన్నయక దామోదర్‌రావు, సయ్యద్ మస్రత్, ఎండీ సర్వర్, సిరికొండ కొమురయ్య, మెతుకు కాంతయ్య, కొమ్ము పోచాలు, బండి స్వామి, బొట్ల వెంకటేష్, కందుకూరు అంజయ్య, దొడ్డుపల్లి జగదీష్, భూషనవేణి సురేష్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, డబుల్‌బెడ్‌రూం దరఖాస్తుదారులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మొహబ్బత్‌కి దుకాణ్ ప్రారంభం




జమ్మికుంట, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రా హుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సంద ర్భంగా శుక్రవారం పట్టణంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు సజ్జధ్ మొహమ్మద్ ఆధ్వర్యంలో మొహబ్బత్ కి దుకా ణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొహబ్బత్ కా షర్బత్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సజ్జద్ మాట్లాడుతూ విద్వే షాల నడుమ ప్రేమను పంచే విధంగా రాహుల్ గాంధీ యావత్ దేశం మొత్తం ఏకం చేయడానికి భారత జోడో యాత్రను ప్రారంభించారని చెప్పారు. 4వేల81 కిలోమీటర్ల దూరాన్ని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వర కు నడిచి యావత్ దేశ ప్రజల బాగోగులు తెలుసుకొన్నారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం భారత్ అనే పేరు మార్చి 14 వేల కోట్ల రూపాయలను వృధా ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉ పాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియో జకవర్గ ప్రధాన కార్యదర్శి చిట్యాల శంకర్, జిల్లా సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ దౌలత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి పర్వేజ్, నాయకులు ప్రభుదాస్, అశోక్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, వెంకటేష్, వంశీ, సమీర్, అశ్ర ఫ్, రవీంద్ర చారి, సాగర్ రావు, చందు, ప్రమోద్, రాము, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ఎంపికైన కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందించిన ఎస్పీ




కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కోడూరి రాజశేఖర్ సివిల్ ఎస్సైగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ కె.సురేష్ కుమార్ రాజశేఖర్‌కు పూల మొక్క అందించి అభినందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కృషి, తపన, మొక్కవోని ధైర్యం ఉంటే సాధించనిదేమి లేద అనడానికి ఉదాహరణ రాజశేఖర్ అని అన్నారు. క్రమశిక్షణ, బాధ్యతతో ఉద్యోగం చేయాలని రాజశేఖర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న వినాయకచవితి, 27న నిమజ్జనం

- విశ్వహిందూ పరిషత్



కరీంనగర్, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): ఈ నెల 18వ తేదీన వినాయక చవితి పర్వదినం, 27న నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్ బాధ్యులు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి అరవై ఏళ్లు పూరయిన సందర్భంగా శుక్రవారం విహెచ్‌పి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగ్ గోరక్ష ప్రముఖ్ రాధాకృష్ణారెడ్డి విహెచ్‌పి నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, నగర అధ్యక్షులు రమేష్ , భజరంగ్‌దళ్ జిల్లా సమ సంయోజక్ కన్నం శంకర్, జిల్లా సహ కార్యదర్శి జగదీష్ హరింద్ర, అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

జమ్మికుంట, సెప్టెంబర్ 8, (మనం న్యూస్): పట్టణంలోని గాయత్రి పిజి కళాశాలలో శుక్రవారం ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు, స్థానిక తాసిల్దార్ రజని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసిఓ మల్లేశం మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు, ఓటు హక్కు ద్వారా జరిగే ప్రయోజనాలు, ఓటు హక్కు వినియోగం పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటు నమోదు చేసుకోని విద్యార్థులకు ఫామ్ సిక్స్, ఫామ్ ఎయిట్, కు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ పర్వేజ్, రాజేందర్, కళాశాల కరస్పాండెంట్ ముస్కే వీరరాజు, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపక బృందం హరీష్, అంజిబాబు, రమేష్, సాగర్, చంద్రయ్య, తహరా, కరుణ, తోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08, (మనం ప్రతినిధి): టెట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న టెట్ పరీక్ష నిర్వహణపై విద్యా, వైద్య, పోలీస్, పంచాయతి, మున్సిపల్, మిషన్ భగీరథ, విద్యుత్, ట్రెజరి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 15న ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు, సాయంత్రం పరీక్ష నిర్వాహణకు 29 కేంద్రాల్లో మొత్తం 8,717 అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెంలో 16 కేంద్రాలు, పాల్వంచ మున్సిపాలిటీలోని 6 కేంద్రాలు, మణుగూరు లో 8, భద్రాచాలంలో 7 కేంద్రాల్లో ఉదయం పరీక్ష జరుగుతుందని చెప్పారు. సాయంత్రం కొత్తగూడెం లో 16, పాల్వంచలో ఒకటి, మణుగూరులో 5, భద్రాచలంలో 7 కేంద్రాల్లో జరుగుతుందని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా అదనపు బస్సుల ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పరీక్ష నిర్వహణకు 380 మంది ఇన్విజిలేటర్లు, 148 మంది హాల్ సూపరింటెండెంట్లు, 37 మంది శాఖ పరమైన అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 9 మార్గాలకు 9 మంది రూటు అధికారులను నియమించామని చెప్పారు. ప్రతి కేంద్రంలో సిసిటివి లు ఉండాలని చెప్పారు. మంచి నీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని చెప్పారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడవని చెప్పారు. ఈ సమా వేశంలో ఏ ఎస్పి విజయ బాబు, డీఈఓ వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, ఆర్టీసీ డివిఎం భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సలహాలు, సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును సంప్రదించాలని ఆయన తెలియజేశారు. హెల్ప్ లైన్కొరకు పూసపాటి సాయి కృష్ణ 9396654181 నంబర్‌కు కాల్ చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు.

## కాంగ్రెస్ కమిటీలలో దాగుడుమూతలకు ఫుల్‌స్టాప్

- మండలాద్యక్షులను నియామకాలపై స్పష్టత



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08, (మనం ప్రతినిధి): నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షులు ఎవరనేది ప్రశ్నార్థకంగా ఉండేది. అన్ని సందేహాలకు ఫుల్ స్టాప్ పెడుతూ భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోపాటు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో మండలాధ్యక్షులు టౌన్ అధ్యక్షులు ఎవరనేది ప్రశ్నార్థకంగా ఉండేది. డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య స్వయంగా మండలాధ్యక్షులకు టౌన్ అధ్యక్షులకు నియామక పత్రాలను అందించడంతో కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు ఉన్న సందేహాలు పటాపంచలయ్యాయని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ స్వతంత్ర భావాలు ఎక్కువ, అన్ని వర్గాల మనోభావాలను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందనేది జగమెరిగిన సత్యమే. పార్టీలో బహు నాయకత్వం ప్రభావం ఎక్కువగా ఉంటున్న విషయం పాఠకులకు విదితమే. ఏడాది క్రితం ఎఐసిసి నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర అనంతరం, జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో డీలా పడిందనే చెప్పుకోవచ్చు. ఈ తొమ్మిదేళ్ల సమయంలో, గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారు, కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన ప్రజాప్రతినిధులు చాలామంది పార్టీని వదిలి పాలకపక్షమైన అధికార పార్టీలో చేరిపోయారు. కానీ అధికారం అనుభవించడానికి ఏ అవకాశాలు లేకపోయినా, పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, కేవలం పార్టీ కోసమే పని చేస్తూ, తమ సొంత ఖర్చులతో పార్టీ జెండాని మోస్తూ పార్టీని బ్రతికించుకున్న నాయకులు కార్యకర్తలు అనేకమంది జిల్లా వ్యాప్తంగా ఉన్నారనేది నగ్న సత్యం. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీలో మేం అంటే మేమే మండలాధ్యక్షులం అంటూ, పలువురు నాయకులు పత్రికా ప్రకటనలు ఇచ్చుకోవడం, పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం, జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ ఆధ్వర్యంలో, జిల్లాలోని అన్ని మండలాలకు, టౌన్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే , జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను వారికి అందించడం సంచలనంగా మారింది. మాజీ ఎంపీ పొంగలేటి శ్రీనివాసరెడ్డి సీఎం కేసీఆర్ ను విభేదిస్తూ, బిఆర్ఎస్ పార్టీని వీడి, ఎన్నో రకాలుగా ఆలోచించి, చివరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి చేరిక ముందు నుండి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులుగా ఉంటున్నప్పటికీ, పార్టీ పిలుపుమేరకు ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లాలోని మండల టౌన్ పార్టీ అధ్యక్షులు నియామకాలు చేస్తూ అందరికీ నియామక పత్రాలు అందించడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎవరున్నారు ? అనే సందేహాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లైంది. భద్రాచలం సరెళ్ళ నరేష్, దుమ్ముగూడెం లంకా శ్రీనివాసరావు, చర్ల ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బూర్గంపాడు దుర్గంపూడి కృష్ణారెడ్డి, అశ్వాపురం ఓరుగంటి బిక్షమయ్య, మణుగూరు మండలం పెరినాకి నవీన్, మణుగూరు టౌన్ బోనగిరి శివ సైదులు, పినపాక గొడిసాల రామనాథం, కరకగూడెం సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక నియోజకవర్గంలోని ఆళ్లపల్లి మండలానికి పాయం రామనరసయ్య, గుండాల మండలానికి ముత్యమాచారి, కొత్తగూడెం టౌన్‌కు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండలానికి సకినాల వెంకటేశ్వరరావు, చుంచుపల్లికి అంతోటి పాల్, పాల్వంచ టౌన్ నూకల రంగారావు, పాల్వంచ మండలం కొండెం వెంకన్న గౌడ్, సుజాతనగర్ చింతలపూడి రాజశేఖర్, ఇల్లందు టౌన్ దొడ్డ డానియల్, ఇల్లందు మండలం పులి సైదులు, టేకులపల్లి భూక్య దేవానాయక్, దమ్మపేట మద్దిశెట్టి సత్యప్రసాద్, చంద్రుగొండ దారం గోవిందరెడ్డి, ములకలపల్లి తాండ్ర ప్రభాకర్ రావు, అన్నపురెడ్డిపల్లి వనమా గాంధీ, జూలూరుపాడు మాలోత్ మంగీలాల్ నాయక్ లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాలను అందజేశారు. దీంతో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షులుగా ఎవరికి వారే చలామణి అవుతున్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామక పత్రాలు అందజేస్తూ అనుమానాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లైంది.

## మొక్కుకున్న వారికి కొలువు బంగారం కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ


- ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08, (మనం న్యూస్ : కొంగుబంగారంగా కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ గ్రామంలో వేడుకలకు ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం మేరకు ఆలయ ధర్మకర్త అయిన లక్కరాజు రత్న ప్రసాద్ ఏకైక కూతురు వెంకట సాయి సుప్రజకు ఉన్నత ఉద్యోగం రావటంతో ఉత్సవాల ఖర్చు ఆమె భరించినట్లు ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ తెలిపారు. గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగకు ఇంటి ఆడపడుచుల్ని పిలిపించి కులమతాలకు అతీతంగా ఎంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన భక్తుల వద్ద నుంచి ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణ మూర్తి వేదమంత్రాల తో పూజలునిర్వహించారు. మొదట గ్రామంలో ఘనంగా బోనాలతో కనకదుర్గమ్మ అమ్మవారికి మంగళ వాయిద్యాలు మేళ తాళాలు మహిళల కోలాటాల మధ్య ఘనంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని దుర్గమ్మ గుడి శిథిలావస్థకు చేరడంతో ఆలయ ధర్మకర్త కోరిక మేరకు పది సంవత్సరాల క్రితమే ప్రస్తుతం ఉన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రెండు లక్షల రూపాయలు దుర్గా గుడి పున నిర్మాణం కోసం విరాళంగా ఆర్థిక సహాయం అందించిన ఘనత ఆయనదేనని ఆయన తెలిపారు. అంతేకాకుండా గుడికి భక్తులు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సిసి నిర్మాణం చేపట్టారని ఆయన తెలిపారు. గ్రామంలో రైతులతో పాటు ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వీరబోయినక మౌనిక శ్రీనివాస్ సర్పంచ్ అన్నం లింగారెడ్డి గ్రామ పెద్దలు కాకి వెంకట్ రెడ్డి దంతాల బాలరాజు కొండా లక్ష్మీ నరసయ్య బోనగిరి మధు తాటికొండ ఆంజనేయులు చెల్లె తనీష్ కుమార్ వేణుగోపాల దేవస్థానం చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు అన్న గుండెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆక్రమణ పర్వం

- అనుమతులు లేని నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి



మధిర, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): మధిర మున్సిపాలిటీలోని రోజు రోజుకు ఎక్కువ అవుతున్న అక్రమణల పర్వం. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీర్పు ప్రజల విమర్శలు ఎలువెత్తుతున్నాయి. మున్సిపాలిటీలోని అనేకమంది ఆక్రమణలకు పాల్పడుతున్నారు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లను సైడ్ డ్రైనేజీలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టారు వీటిని తొలగించడంలోని మధిర మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. దీనితో పాటుగా పలు ప్రాంతాల్లో మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు రాయకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడానికి విమర్శలకు తావిస్తుంది. మధుర మున్సిపాలిటీలోని అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిగాని అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఏదో విధంగా మున్సిపాలిటీ లోని కింద స్థాయి అధికారులను ప్రసన్నం చేసుకొని ఎంతోకొంత కాసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా అధికారులు చూసి చూడనట్లు ఉంటే రానున్న కాలంలో అనేక కాలువలు ఆక్రమణకు గురై వర్షాకాలంలో మధిర పూర్తిగా జలదిబ్బందానికి గురవుతుందని పట్న ప్రజల అభిప్రాయపడుతున్నారు. మున్సిపాలిటీ రోడ్డుపై రేకుల షెడ్డును నిర్మిస్తూఅద్దెకు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సదరు వ్యాపారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే దారిలో రోడ్డుపైనే రేకుల షెడ్డు నిర్మాణం చేపడుతున్న కూడా అధికారుల స్పందించకపోవడాన్నిఇక్కడ దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్న చందంగా మారిందని మధిర పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణ తొలగించుట, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మధిర పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీమంత్రి సంభాని



కూసుమంచి, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచికి చెందిన, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటరమణ, ఇటీవ ల పాముకాటుకి గురై హైదరాబాద్ మలకపేట్ యశోద హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ వారిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల గురించి వాకబుచేసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హఫీజ్, చెన్ను రవి, చెన్ను యాదగిరి, చెన్నుకోటయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ



కూసుమంచి, సెప్టెంబర్ 08 (మనం న్యూస్) : కూసుమంచి మండలం పోచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఐక్యంగా ఉండి దేవాలయ నిర్మాణం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ సహాయం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పొట్ట అంజయ్య, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, మాజీ మండలాధ్యక్షుడు చాట్లల పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా తెలుగు భాషా దినోత్సవం



మధిర, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని మాటూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. దీవి సాయికృష్ణమాచార్యులు కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ మాతృభాష ఎంతో మాధుర్యాన్ని కలిగిస్తుందని, దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషలో చేసిన సేవలు కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని తెలుగు ఉపాధ్యాయులు వేము రాములు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బానోత్ బావ్ సింగ్, పి లక్ష్మి, గుంటుపల్లి రమాదేవి పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకి ఓటేస్తాం.. రేగా కాంతన్నని గెలిపిస్తాం

- ఇంటింటికి బిఆర్ఎస్ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ



కరకగూడెం సెప్టెంబర్ 08, (మనం న్యూస్): ఇంటింటికి టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీలో భాగంగా శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే నినాదంతో గ్రామంలోని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు తొమ్మిదేళ్ల పాలనలో నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకుంటూ వాటిని వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఆరు గుర్తుకు ఓటేసి రేగా.కాంతన్నాను ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఈసం.సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు,మాజీ ఎంపిటీసి నిట్టా. ఏడుకొండలు సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిట్టిమల్ల.ప్రవీణ్,యువజన నాయకులు కొమరం. నాగేశ్వరరావు, తోలెం.ప్రవీణ్,కొర్స.విజయ్ పాల్గొన్నారు.

## పర్యవేక్షణ కొరవడిన మన ఊరు మన బడి పనులు

- రెండు అడుగులు లేని ఫిల్లర్ గోతులు
- అయోమయంలో విద్యార్థుల భవిష్యత్తు



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): మండల పరిధిలోని మర్కోడు ఎంపీపీ ఎస్ పాఠశాల పనులు ప్రారంభం కాకముందే నాణ్యత కొరవడి అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాల్సి ఉండగా గోతులు తీసి వేసవి సెలవులు కావడంతో కాంట్రాక్టర్ దాన్ని మరిచారు. వర్షాలకు వాటిలో నీళ్లు నిండి బురదమయం కావడంతో ఓ పిల్లాడు ఆ పిల్లర్ల గోతిలో పడి స్వల్పకాయలు అయ్యాయి. అధికారుల ఆదేశాలతో కాంట్రాక్టర్ గోతులను పూడ్చించారు. జిల్లా అధికారుల ఒత్తిడితో ఆళ్లపల్లి మన ఊరు మనబడి ఏఈ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తీసుకురాగా మరల గోతులను తీశాడు. ఆ గోతులను నాలుగు అడుగులు తీపించాడు. ఇటీవల వర్షాలు కురవడంతో మట్టి మొత్తం దాంట్లో కూరుకుపోయింది. వాటిని నామమాత్రంగా మట్టితొలగించారు. సరిపడా లోతు లేకపోయినప్పటికీ ఆ గోతిలో కంకర ఇసుక కలిపి లోకారంగా చేశారు. పిల్లర్ వేయడానికిపైన భూమికి కనీసం రెండు అడుగుల ఎత్తు మాత్రమే మిగిలి ఉంది. కనీసం ఫిల్లర్ల లోతు తీయకుండానే పిల్లర్లు ప్రారంభిస్తున్నారని ఇలా అయితే భవిష్యత్తులో భవనం ఎలా దృఢంగా ఉంటుందని సరైన ప్రణాళిక లేకుండా భవన నిర్మాని చేపడితే విద్యార్థుల భవిష్యత్తు ఎలా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారి పర్యవేక్షణ లోపం వల్లే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏఈ డీఈలు పర్యవేక్షించి విద్యార్థుల భవిష్యత్తు కి మెరుగులు దిద్దే మన ఊరు మనబడి మనలను ప్రణాళిక బద్దంగా నిర్మించాలని కోరుచున్నారు.సంబంధిత ఏఈ సురేష్‌ని వివరణ కోర గాఫిల్టర్ గోతులను లోతు తక్కువగా తీయించిన విషయమును గ్రామస్తులు మాకు తెలియజేయడం జరిగిందని అన్నారు వాటిని పర్యవేక్షించి సరైన ప్రణాళికతోనే నిర్మించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి తీర్మానం ఇస్తే నాకేంటి ?

- అంటున్న సర్పంచ్
- మండల అధికారులు స్పందించేనా ?

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిధులు మంజూరు చేయించారు. అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు ఇతర రోడ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలో ఓ సర్పంచ్ మా గ్రామ పంచాయతిలో వేసే సీసీ రోడ్లకు ఇతర రోడ్లకు తీర్మానం ఇవ్వాలి అంటే నాకు పారితోషకం ఇవ్వాల్సిదేనని హుకుం జారీ చేశాడు. రోడ్లు వేసేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ నివ్వెరపోయి ఇలాంటి పారితోషికాలు చెల్లించే అవసరం లేదని నిర్మొహమాటంగా చెప్పి వెనక్కి వెళ్లిన్నట్టు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా ఎవరైనా రోడ్లు వేయడానికి ముందుకు వస్తారా ? ఇంత జరుగుతున్న మండలంలో సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లలేదా ? విషయం తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ గ్రామ పంచాయతీ నీ కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ఏన్కూరు, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల ఎంపీపీ ఆరెం వరలక్ష్మి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో బి.వేణుమాధవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఇండ్లలోకి వెళ్లి నీళ్లు ఉన్న గోళాలు, డ్రమ్ముల్లోని నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఖాళీ స్థలాల్లోని వర్షపు నీటిని పరిశీలించారు. వర్షపు నీటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఈ దోమలతో విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వివరించారు. వాన కాలంలో నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు సంచులు, డిస్పోజల్ గ్లాసులు వంటి చెత్తను సైడ్ కాలవలో వేయకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఉప సర్పంచ్ వేముల రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, ఏఎన్ఎం రమణ, అంగన్వాడీలు సుశీల, అరుణ, ఆశాలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకాన్ని అర్హులైన పేదలందరికీ ఇవ్వాలి




మధిర, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): దరఖాస్తు పెట్టుకున్న పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మదిర మండలంలో సుమారుగా 5000 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం 500 ఇండ్లు కేటాయించటం ఏమిటని ప్రశ్నించారు?. ప్రభుత్వం లబ్ధిదారులను ప్రకటించక ముందే గ్రామంలో అధికార పార్టీ నాయకులు తమ వద్దకు లిస్ట్ వచ్చిందని మాయమాటలు చెప్పి ప్రజలను భ్రమలకు గురి చేయటం సరైనది కాదని అన్నారు. ప్రజలంతా సొంత ఇంటి కల నెరవేర్చుకొనడం కోసం గత తొమ్మిది సంవత్సరాలుగా ఎదురు చూస్తుంటే మాయమాటలతో మభ్య పెట్టడం కాకుండా ప్రజల పక్షాన పోరాడి ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకాన్ని అందించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆవాజ్ యోజన పథకం ప్రకటనలకే పరిమితం అయింది తప్ప పేదోళ్లకు ఇంటి నిర్మాణం కోసం రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.ఎన్నికలు ముందు కూడా ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్రకుమారి, మండల నాయకులు మద్దాల ప్రభాకర్, ఓట్ల శంకర్రావు, వడ్రానపు మధు, తేలపోలు రాధాకృష్ణ, పడకంటి మురళి, పల్లికంటి వెలసన్ నాయుడు శ్రీరాములు, పుచ్చకాయల కిషోర్, క బాజినేని వెంకట నరసయ్య, వాడిత్యాలాలు, అల్లూరి నాగేశ్వరావు, నాయకులు పాల్గొన్నారు.

## 11న సన్నాహక సభను విజయవంతం చేయండి

- జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు



మధిర, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): ఈ నెల 11 తేదీన జరిగే సన్నాహక సభను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ కమల్ రాజు కోరారు. మధిరలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభ నుండే ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నట్లు తెలిపారు. ఈ సభకు నియోజకవర్గ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో తరలిరావాలని కోరారు. సిరిపురం, ఆత్కూర్ రింగ్ సెంటర్ నుండి భారీ ర్యాలీగా మధిర పట్నంలో నిర్వహించిన అనంతరం వ్యవసాయ మార్కెట్ నందు సభ జరుగుతుందని తెలిపారు. సభకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## ట్రాక్టర్ ఇంజన్‌కు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): వ్యవసాయ అవసరాల కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన ఘటన మండలంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. మండలంలోని ఏనుగుంట తండా గ్రామపంచాయతీ శివారు నాయకుల తండాకు చెందిన బానోతు టిక్యా వ్యవసాయ అవసరాల నిమిత్తం ట్రాక్టర్ ని కొనుగోలు చేశాడు. శుక్రవారం తెల్లవారుజామున కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కి నిప్పంటించారు. ఈ విషయమై బాధితుడు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన ఎదుగుదలను ఓర్వలేని వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని పేర్కొన్నాడు.

# మంత్రి పువ్వాడకు అభినందనల వెల్లువ

- మంత్రిగా నాలుగేళ్ళు పూర్తి చేసుకోవడం పట్ల పలువురి హర్షం
- ఖమ్మం క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు
- కార్యకర్తలు, ప్రజల మధ్య కేక్ కటింగ్





ఖమ్మం, సెప్టెంబర్ 08, (మనం బ్యూరో) : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు ఆయనను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీడియోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధుల నడుమ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామీ వారి దేవాలయం నుండి ప్రత్యేకంగా వచ్చిన అర్చకులు మంత్రి పువ్వాడకు వేదాశీర్వచనాలు ఇచ్చి భద్రాద్రి రామయ్య ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్కుమార్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డివి, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం, కొత్తగూడెం ఆర్‌టిఏ మెంబెర్స్ వల్లభనేని రామారావు, గూడపాటి శ్రీనివాస్, కార్పొరేటర్ లు, వివిధ శాఖల ప్రభుత్వం అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, తదితరులు మంత్రికి శాలువాలు కప్పి సత్కరించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్హసన్, ఆర్వీఎస్ సాగర్, నందగిరి శ్రీను, దాసరి రవికుమార్, శాబాసు జ్యోతి, స్వప్న తదితరులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు మంత్రికి శుభాకాంక్షలు చెప్పి కేక్ కట్ చేయించారు.

# ప్రేగుసమస్యతో.... ప్రాణాపాయ స్థితి

- 19 ఏండ్లుగా అవస్థ పడుతున్న గోపిరాజ్
- వైద్య సహాయం కోసం ఎదురుచూపులు
- కొడుక్కి ప్రాణబిక్ష పెట్టండంటూ తల్లిదండ్రులు వేడ్కోలు



ఏన్కూరు, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): పుట్టుకతోనే అనారోగ్యంతో అవస్థ. 19 ఏండ్లుగా ప్రేగు సమస్యతో నరకయాతన. అల్లారుముద్దుగా ఆడుకోవలసిన కొడుకు కళ్ళ ముందే అవస్థ పడుతుంటే ఆ తల్లిదండ్రులు బాధ వర్ణనాతీతం. రోజువారి కూలికి పోతేనే జీవనాధారం. కొడుకు వైద్యం కోసం లక్షల్లో అప్పులు. ఏమి చేయలేని దీనస్థితి. ఈ నేపథ్యంలో వైద్య సహాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామపంచాయతీలో అంబేద్కర్ నగర్‌కు చెందిన మోదుగు నరసింహారావు సుజాత దంపతుల కుమారుడు గోపిరాజ్ పుట్టిన మూడు నెలలు వరకు ఆరోగ్యంగానే ఉన్నాడు. 3 నెలలు ముద్దు మురిపాలు అందించిన కొడుకును చూసి మురిసిపోయిన దంపతులకు 19 సంవత్సరాలుగా మనోవేదనే మిగిల్చాడు. అకస్మాత్తుగా కొ డుకు ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో హాస్పటల్ కు తీసుకెళ్లగా ప్రేగు సమస్య ఉందని వైద్యులు తెల్పడంతో ఒక్కసారిగా తల పట్టేసినట్లు య్యింది. అప్పటినుంచి ఇప్పటివరకు కొడుకు కోసం లక్షల రూపాయలు వెచ్చించారు. గోపిరాజ్‌కు ఆపరేషన్ చేయించినా వికటించడంతో యధా స్థితి నెలకొంది. పెరుగుతున్న అప్పులను లెక్కచేయకుండా హాస్పటల్ చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. ఆరు నెలల ప్రాయంలోనే ప్రేగు సమ స్యను గుర్తించిన వైద్యుడు డాక్టర్ రమేష్ సలహా మేరకు హైదరాబాద్ నిలోఫర్ పిల్లల హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అప్పటికే పెద్దప్రేగు కుళ్ళిపోవ డంతో మలవిసర్జనను ఎడమభాగంలో కడుపుకి రంధ్రం ద్వారా బయటికి పంపించే విధంగా ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాల తర్వాత మరల ఆపరేషన్‌తో మలద్వారం ద్వారా మలవిసర్జన జరిగే విధంగా చేసినప్పటికీ ఆ ఆపరేషన్ వికటించింది. విజయవాడలోని మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్ నందు 12 సంవత్సరాల వయసులో డాక్టర్ సుబ్బా రావు సారధ్యంలో మళ్లీ ఆపరేషన్ చేయించారు. ఇది కూడా వికటించడంతో గోపిరాజ్ పరిస్థితి యధాస్థితిలోనే ఉంది. 19 సంవత్సరాలు వచ్చినా పరిస్థితి ఏ మాత్రం మారలేదు. తల్లిదండ్రుల ఆశ చావలేదు. ప్రయత్నం ఆగలేదు. కొడుకును బ్రతికించే ప్రయత్నంలో గత ఏడు నెలల క్రితం హైదరాబాద్ గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్ నందు ఓ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో సుమారు ఎనిమిది లక్షలతో ఆపరేషన్ చేయించారు. అయిన పరిస్థితి మారలేదని గ్రహించిన డాక్టర్లు మలవిసర్జన రంధ్రం సన్నగా ఉందని, ఆపరేషన్ చేసి రంధ్రాన్ని పెద్దదిగా చేశారు. అప్ప టికే పెద్ద ప్రేగుకు మూడు రంధ్రాలు ఉండటం వల్ల మలం ప్రేగురంధ్రాల నుండి, మలద్వారం ద్వారా రావడంతో ఆపరేషన్ చేయించిన చోట చీము పట్టడం దుర్వాసన రావడం, అధికంగా మలవిసర్జన చేయడం ద్వారా నీరసించి మంచానికే పరిమితమయ్యాడు. దీంతో తల్లిదండ్రులు మనోవేదనతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఇన్ని సమస్యలు ఉన్నా, తన ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోయినా అందరితో కలిసిపోయి ఇంటర్మీడి యట్ వరకు విద్యను కొనసాగించుకుంటూ వచ్చాడు. అకస్మాత్తుగా కొడుకు ఆరోగ్య పరిస్థితి క్షీణించిపోవడంతో ఇప్పటికే 19 ఏళ్లుగా వైద్యం చేయి స్తూ ఆర్థికంగా దెబ్బతిన్న తల్లిదండ్రులు తన కొడుకును కాపాడండంటూ ఆర్థిక సహాయం కోసం వేడుకుంటున్నారు. మానవతా దృక్పథంతో దాతలు ఆర్థిక సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు. 7036263827, 9347028957 నెంబర్లలో దాతలు సంప్రదించి ఆర్థిక సాయం చేయాలని బాలుడి తల్లిదండ్రులు కోరుతున్నారు.



# డ్రై డేను పకడ్బందీగా చేపట్టాలి

- పలు ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన



ఖమ్మం, సెప్టెంబర్ 08, (మనం బ్యూరో) : డ్రై డేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రై డేను పురస్కరించుకుని రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్‌లో పర్యటించి ప్రజల్లో డెంగ్యూ దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ, వృధాగా ఉన్న వస్తువులు, నీరు నిల్వ ఉన్న వస్తువులు ప్రదేశాలు పరిశీలించి, నీటి నిల్వతో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వాటర్ బాటిళ్లు, మట్టి కుండలు, మట్టి ఇతర పాత్రలు, వస్తువులను పరిశీలించి, నీరు చేరకుండా జాగ్రత్తలు చేపట్టాలని, కేవలం మన ఇల్లు కాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. డెంగ్యూ పాజిటివ్ కేసు విషయంలో తీసుకున్న చర్యలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆ కేసు ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. పాజిటివ్ వచ్చిన వారి చుట్టుప్రక్కల ఇంటింటికి సర్వే చేసి శాంపిల్స్ సేకరించి లక్షణాలను గుర్తించేందుకు పరీక్షలు చేయాలని, తద్వారా డెంగ్యూకి గురైన ఇంటితో పాటు చుట్టూ ప్రక్కల ఇళ్లల్లో కూడా వ్యాధి ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. ఈడీస్ ఈజిప్టే అనే దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, నవజాత శిశువులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ కలిగియున్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే లుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.వి. అప్పారావు, జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, రఘునాథపాలెం ఎంపిడివో రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ కె. లలిత, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు నీటి సరఫరా

- బిజెపి నాయకుల చొరవతో స్పందించిన మైన్స్ యాజమాన్యం

కారేపల్లి, సెప్టెంబర్ 08, (మనం న్యూస్) : కారేపల్లి మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ లోని ప్రాథమికోన్నత పాఠశాలకు డోలమైట్ మైన్స్ అధికారుల సహకారంతో మండల బిజెపి నాయకులు 100 లీటర్ల మంచినీరు అందజేసే కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు త్రాగేందుకు మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఇటీవల పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు గమనించారు. సమస్యను హుటాహుటిన మాదారం డోలమైట్ మైన్స్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో ప్రతిరోజు స్థానిక మంచినీటి కేంద్రం నుంచి నీరు సరఫరా చేస్తామని జిఎం శివ కుమార్ హామీ ఇచ్చారు. ఈ హామీ ప్రకారం 100 లీటర్ల మినరల్ వాటర్ ను ఉచితంగా పంపిణీ చేసేందుకు శుక్రవారం మండల బిజెపి శ్రేణులు శ్రీకారం చుట్టి విద్యార్థులకు మంచినీటిని అందచేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్ మాట్లాడుతూ పాఠశాల సందర్శించిన సందర్భంలో అనేక సమస్యలు గుర్తించామని అందులో భాగంగా ప్రధానంగా పాఠశాలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో సుమారు 4000 రూపాయలతో విద్యుత్ వైర్ అందజేసి పాఠశాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. మంచినీటి సౌకర్యం సైతం కల్పించడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. సమస్యను మైన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి ప్రతిరోజు 100 లీటర్ల నీటిని ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన మైన్స్ జిఎం శివకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, మండల ఉపాధ్యక్షుడు చీమల శీను, మండల బిజెపి సీనియర్ నాయకులు తాళ్లూరు రాంబాబు తదితరులు తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కీమ్‌లు బిఆర్ఎస్ పథకాలు

- అర్హులైన పేదలకు గృహ లక్ష్మి,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా




ఖమ్మం, సెప్టెంబర్ 08, (మనం న్యూస్) : ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరితమని అన్నారు. ఈ పథకాలనైనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని అన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యులపై భారాలు మోపతున్నారని అన్నారు. సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వర రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. కార్పొరేట్, పెట్టుబడిదారుల రాయితీ కోసం చేసిన అప్పుల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. పెట్టుబడిదారులకు 10% పన్ను తగ్గించి, సామాన్యులపై 18% పన్ను భారం వేస్తున్నారని తెలిపారు. వెంటనే ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, పిన్నింటి రమ్య, దొంగల తిరుపతి రావు, 2, 3 టౌన్, అర్బన్ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను, బత్తిన ఉపేందర్, నాగసులోచన, బేగం, కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సైదులు, తదితరు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారముతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సిడిపిఓ కృష్ణకుమారి



కల్లూరు, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణకుమారి అన్నారు. మండలపరిధిలోని ఓబుల్ రావు బంజర్ గ్రామ పంచాయతీ నందు అంగన్వాడి కేంద్రంలో చంద్రు పట్ల సెక్టార్ సూపర్వైజర్ జొన్నలగడ్డ సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ సర్పంచ్ మాన్ సింగ్ సహకారంతో సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించమన్నారు. ప్రతి ఒక్కరు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను టీచర్స్ స్వయంగా తయారు చేసి ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నారాయణ, ఏయన్ యం సుధారాణి, చిట్టెమ్మ, ప్రియాంక అంగన్వాడీ టీచర్స్ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 0,8 (మనం న్యూస్): ఎర్రుపాలెం మండలం రాజులదేవరపాడు గ్రామపంచాయతీ నందు శుక్రవారం హోమియో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి కలకలు రాకుండా మందులు పంపిణీ చేశారు. హోమియో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి గురువారం, శుక్రవారం, శనివారం, హాస్పటల్ నందు అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలు హాస్పటల్ కి వచ్చి అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్ల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

బోధన్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): బోగస్ ఓట్ల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని మాజీ మంత్రి, పిసిసి కోశాధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పెద్ద సంఖ్యలో బోగస్ ఓట్లు నమోదైనట్లు తెలిపారు. ఈ విషయంలో అధికారులే ప్రజలకు జవాబు దారీలుగా వ్యవహరించాలన్నారు. అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి నకిలీ ఓట్లను తొలగించాలని సూచించారు. బోగస్ ఓట్ల నమోదు తో



అధికారం చేజిక్కించుకోవాలనుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని, గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాది సంఖ్యలో బోగస్ ఓట్ల నమోదుకు ఆన్లైన్ దరఖాస్తులు రావడం విస్మయానికి గురి చే స్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు తేరుకొని బోగస్ ఓట్ల వ్యవహా రాన్ని నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గంగా శంకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి, బోధన్ మండల ప్రెసిడెంట్, నాగేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, జిల్లా వైస్ ప్రెసి డెంట్ గంగాధర్ గౌడ్, సాలూరు మండల ప్రెసిడెంట్ రవి, వర్కింగ్ ప్రెసి డెంట్, హనుమంతరావు, బడు,ఇనాయత్, జహీర్, రిజ్వాన్, భద్రరావు, విష్ణువర్ధన్,మున్నా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ధరలపై కదం తొక్కిన ఎర్రదండు

- తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన ధర్నా



నేలకొండపల్లి, సెప్టెంబర్ 08, (మనం న్యూస్) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పేదలపై పెంచిన భారాలకు వ్యతిరేకంగా శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రదండు కదం తొక్కింది. స్థానిక పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదలపై మోపిన బారాలను తక్షణమే నియంత్రించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూ పేదల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టేకోల వెంకన్న, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, దండా సూర్యనారాయణ, తెల్లమేకల శేషుబాబు, పెదపాక భాస్కర్, చింతలపాటి భాస్కర్, గాదె వెంకటేశ్వర్లు, రావెళ్ల అజయ్, పాపినేని బాబు, కె.వి చారి, దుగ్గి నరసింహారావు, మారుతి సూర్యనారాయణ, దుగ్గి జానమ్మ పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విష జ్వరాలు

- డెంగ్యూతో విద్యార్థిని మృతి



మధిర, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): మధిర మున్సిపాలిటీ పరి ధిలోని మడుపల్లిలో గత కొద్ది రోజులుగా విష జ్వరాల బారినపడి అనేకమందిసతమతమవుతున్నారు. ఈ నేపద్యంలో గత వారం రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడు తూ తాటికొండ హైమావతి అనే విద్యార్థిని విజయవాడ ప్రైవేట్ ఆ స్పత్రిలో గురువారం రాత్రి మృతి చెందింది. మడుపల్లిలో ప్రతి కు టుంబంలో ఒకరికి డెంగ్యూ, టైఫా యిడ్ విషజ్వరం వచ్చినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. అం దుకు గల కారణం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, దోమ లు విపరీతంగా ఉండటం వలన విష జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో ఉన్న మడుపల్లిపై మున్సిపాలిటీ అధికారులు సరైన దృష్టి సారించకపో వడంతో సైడ్ డ్రైనేజీ లేకపోవడం వలన మురికినీరు నిల్వ ఉండి దాంట్లో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలామంది విష జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలకమండలి సంబంధిత వైద్య బృందాలు మున్సిపాలిటీలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని మడు పల్లికి చెందిన ప్రజల కోరుతున్నారు.

## వైరాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



కారేపల్లి, సెప్టెంబర్ 08, (మనం న్యూస్) : బిఆర్ఎస్ వైరా ముఖ్య కార్యకర్తల సమావేశానికి శుక్రవారం కారేపల్లి నుండి భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అసమ్మతి జ్వాలలు చెల్లరేగుతుంటే కేవలం వైరా నియోజకవర్గంలో మాత్రమే రాములు నాయక్ పిలుపుతో కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని అధిష్టానం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒక పిలుపుతో మండలం మొత్తం తరలిందని ఇది కేవలం రాములు నాయక్ నాయకత్వానికి మచ్చుతునకగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపిలవి అసత్య ఆరోపణలు

- ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక అర్థరహిత విమర్శలు
- మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్ దేశాయ్

బోధన్ సెప్టెంబర్ 08, (మనం న్యూస్): బోగస్ ఓట్ల విషయంలో బిజెపి, కాంగ్రెస్ నాయకులు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్.దేశాయ్ విమర్శించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆయన కుటుంబ సభ్యులు నిరుపేదలకు, నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇవి మాత్రం ప్రతిపక్షాలకు కనపడవన్నారు. ప్రజలకు చేసే సేవా కార్యక్రమాలను కూడా హేళన చేస్తూ మాట్లాడడం బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకానికి నిదర్శమని పేర్కొన్నారు. బోగస్ ఓట్ల విషయంలో గతంలో శాసనసభ్యులు మహమ్మద్ షకీల్ ఆమీర్ స్వయంగా ఆర్డిఓ కు ఫిర్యాదు చేసిన విషయాన్ని దేశాయ్ గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో తమ



ఓటమి ఖాయమని తెలిసిన కాంగ్రెస్, బిజెపిలు కూడబలుక్కొని, గత్యంతరం లేక తమ నాయకుడిపై నిందారోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్దే రాజేశ్వర్, రైతు విభాగం పట్టణ అధ్యక్షుడు నక్క లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పన సమీక్ష

- రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం

ఖమ్మం, సెప్టెంబర్ 08,( మనం న్యూస్): స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదుకు ఈ నెల 19 వరకు గడువు ఉన్నట్లు, అర్హులైన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నెల 26, 27, ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యాచరణ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులను, ఫారం-6,7,8 లతో అందుబాటులో ఉంచి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి ప్రత్యేక కార్యాచరణలో ఫారం-6 క్రింద 12084, ఫారం-7 క్రింద 3044, ఫారం-8 క్రింద 4359 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులపై విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి సహకరించాలని ఆయన అన్నారు. జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్థాయిలో ప్రతి గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖుల ఓట్లు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఇవిఎం డిమాన్ స్ట్రేషన్ కేంద్రాల



ను ఇప్పటివరకు 12478 మంది సందర్శించినట్లు, 11630 మంది మాక్ ఓట్ వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు 822 పోలింగ్ కేంద్రాలలో ప్రచారం చేపట్టి, ప్రజల్లో ఓటుహక్కు గురించి, ఇవిఎంల ద్వారా ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్ డిటి అన్సారీ, ఆప్ పార్టీ ప్రతినిధులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, సీపీఐ పార్టీ ప్రతినిధి పి. వెంకటేశ్వరరావు, ఐఎన్ సి ప్రతినిధి ఎన్. సత్యం బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టిడిపి ప్రతినిధులు కె. కరుణాకర్, పిటిఆర్. కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా

కల్లూరు, సెప్టెంబర్ 08, ( మనం న్యూస్): కష్టపడి పనిచేసి నిజాయితీగా ఉండేవారికి పదవుల కోసం ప్రాకులాడాల్సిన అవసరం లేదని, పనితీరును బట్టి పదవులు ఉంటాయని మాడుగుల చిన్న కృష్ణయ్య విషయంలో నిజం కాబోతుందని చెప్పవచ్చు. మండలంలో సరిహద్దు ప్రాంతమైన చిన్నకోరుకొండి గ్రామంలో బిజెపి గ్రామ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం మొదలై సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అర్హత కలిగిన స్థాయికి ఎదగడం మండలంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలియవచ్చింది. శుక్రవారం హైదరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నాడు. 2005లో మధిర ప్రైవేట్ కళాశాల నందు బియస్సి పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో యంబిఏ పూర్తి చేసిన పి జి విద్యార్థి. తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ విద్యార్థి విభాగం నందు తెలంగాణ కోసం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ 2009 నుంచి తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారుడు. నవంబర్ 28 ఓ యూ జాక్ ఏర్పడినప్పటినుంచి అనేక ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాలొని 2014 వరకు తెలంగాణ పోరాటంలో అలుపెరగని ఉద్యమ నేతగా ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో భారతీయ జనతా పార్టీలో చేరాడు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆక ర్షితులై పార్టీలో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. తన స్వగ్రామైన చిన్నకోరు కొండి బిజెపి కార్యకర్తగా, గ్రామ అధ్యక్షులుగా పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనేవాడు. మాడుగుల చిన్నికృష్ణ పనితనం ఆయన సేవలో పార్టీకి చాలా అవసరమని గమనించిన బిజెపి మండల అధ్యక్షులు గుమ్మ





రామకృష్ణ 2019 మండలంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎవరు ఏంచేస్తున్నారనేది అధిష్టానం చూస్తూనే ఉంటుంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా పార్టీ లో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పజెప్పారు. పార్టీలో తన బాధ్యతను న యవంచన లేకుండా నిజాయితీగా నిర్వహిస్తూన్న క్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించడ్డారు. ప్రజలకు మరింత చేరువ అవ్వాలని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పార్టీలో చురుగ్గా పనిచేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం భార తీయ జనతా పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి శుక్రవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తుచేసుకున్నాడు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలంతా భారతీయ జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వదించాలని బిజెపి కార్యకర్తలను, ప్రజలను కోరు తున్నట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

## సాగర్ జలాలు విడుదల పట్ల రైతులు హర్షం

- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రకు రైతుల కృతజ్ఞతలు

కల్లూరు, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): వర్షాభావ పరిస్థతుల్లో ఎండిపోతున్న రైతుల పంటపొలాలను ఆదుకోవడం కోసం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో విడుదల చేసిన సాగర్ జలాలను మండలంలోని కప్పలబందం సాగర్ రెగ్యులేటర్ వద్ద బి అర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు జలాలను పరిశీలించారు. పసుపు, కుంకుమ, పూలను వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, బి అర్ ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డా,, లక్కినేని రఘు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం స్వతహాగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడం ముఖ్యంగా వరిసాగు విస్తీర్ణం ఎక్కువ కలిగి ఉండటంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయనీ, రైతులు పెద్ద మొత్తంలో వ్యవసాయ పెట్టుబడులు పెట్టి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితుల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతుల పక్షాన ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం కేసీఆర్ తో మాటాడారని తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర నిరంతరం ప్రజల పక్షాన పోరాడే ప్రజా నాయకుడనీ రైతుల కష్ట సుఖాలు ఎరిగిన నాయకుడని, కొందరు ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సీజన్ రావడంతో కొత్త కొత్త అవతారాలతో ప్రజల వద్దకు వస్తున్నారని, ఎన్నికలు పూర్తయిన మరుక్షణం మళ్ళీ కనబడరని అలాంటి వారి మాయ మాటలకు మోసపోకుండా ప్రజల అవసరాలు గుర్తించి ఆదుకునే తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర నాయకత్వానికి రైతులు, ప్రజలు అండగా నిలవాలని విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి అధికారులు, సర్పంచ్ నందిగాం ప్రసాద్, బి అర్ ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు తల్లపురెడ్డి సత్యనారయణ రెడ్డి, గొల్ల మందల ప్రసాద్, వల్లభనేని శ్రీనివాసరావు, పుసునూరి శ్రీనివాసరావు, గుర్రాల పెద్ద నర్సిరెడ్డి, యరమల చెన్నారెడ్డి, తల్లపురెడ్డి భద్రారెడ్డి, వల్లభనేని రవి, పెద్దబోయిన నారాయణ రావు, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, శీలం నారాయణ రెడ్డి, మోదుగు నాగేశ్వరరావు, మంచాల బొడ్డెయ్య మరియు పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లు తొలగించాలని బిజెపి ధర్నా



బోధన్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతోనే బోగస్ ఓట్ల నమోదుకు పూనుకున్నారని, దొంగ ఓట్లతో రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని పలు బూత్‌ల్లోగత కొన్ని రోజుల్లోనే అక్రమంగా వేలాది ఓట్ల దరఖాస్తు చేశారని, అలాంటి బోగస్ ఓట్ల దరఖాస్తులను తక్షణమే తిరస్కరించాలన్నారు. బోగస్ ఓట్ల నమోదుకు సహకరిస్తున్న మీసేవ కేంద్రాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, అడ్లురి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, వివిధ మండలాల అధ్యక్షులు కొలిపాక బాలారాజు, మనోహర్, ఇంద్రకరణ్, సరిన్, గోపికృష్ణ, ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన వినయ్ రెడ్డి



ఆర్మూర్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బిజెపికి చెందిన దాదాపు 500 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్‌లది ఒకే దారని, సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 30 నుండి 40 వేల మెజారిటీతో జీవన్ రెడ్డి ని మట్టి కరిపించి టిపిసిసికి బహుమతిగా ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మాజీ శాసన సభ్యులు ఈరవత్రి అనిల్, టీపీసీసీ అధికార ప్రతినిధి వేణు గోపాల్ యాదవ్, నిజామాబాద్ జిల్లా నాయకులు, ఆర్మూర్ ప్రాంత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహారం పట్ల అవగాహన సదస్సు



బోధన్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): పోషకాహార మాసంలో భాగంగా శుక్రవారం మండలంలోని భవానీపేట అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో గర్భిణీ లకు, బాలింతలు, వారి కుటుంబసభ్యులకు పోషకాహారం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకారం గురించి గర్భిణీ, బాలింతలకు రోజువారీ ఆహారంలో పోషకాలతో కలిగిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ ప్రసాద్, ఉపసర్పంచ్ సాయిలు, అంగన్వాడీ టీచర్లు లలితా, సలీమా, రాధిక, విజయలక్ష్మి, సుజాతా తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయానికి ఎమ్మెల్యే షకీల్ విరాళం



బోధన్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): పట్టణంలోని పురాతన హనుమాన్ ఆలయ నవీకరణ పనుల నిర్వహణకు తనవంతు సహాయంగా ఎమ్మెల్యే షకీల్ లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలయ నవీకరణకు తన వంతు సహాయంగా లక్ష రూపాయలు అంది స్తానని గతంలో ఇచ్చి హామీ మేరకు బిఆర్ఎస్ నాయకులతో లక్షరూ పాయల విలువ చేసే చెక్కును పంపించారు. శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగన్న యాదవ్‌కు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, శివాలయం మాజీ చైర్మన్ భరత్ యాదవ్, గ్రామాభివృద్ధి కమిటీ కోశాధికారి కొండ్ర వెంకట్, ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్ రెడ్డి, కమిటీ సభ్యులు సింగం లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ

ఏన్కూరు, సెప్టెంబర్ 08, (మనం న్యూస్): పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బీరవల్లి వెంకటమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ వెంకటమ్మ మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని, తల్లి-బిడ్డల వెయ్యి రోజుల సంరక్షణపై మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలియజేశారు. పరిశుభ్రత, ఆరోగ్య భద్రత గురించి వివరించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్, వార్డు మెంబర్ రేసు రోశయ్య, ఆశా వర్కర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్ పావని, ఆంధ్రవాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 21న రెండో విడత డబుల్ ఇళ్లు

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు.

**త్వరలో గృహలక్ష్మి పథకం ప్రారంభం..**

హైదరాబాద్‌లో గృహలక్ష్మి పథకం కూడా త్వరలో ప్రారం భమవుతుందని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఈ పథకానికి సంబంధించి హైదరాబాద్ నగర పరిధి వరకు కొన్ని మార్పులు చేర్పులు చేయాలని మంత్రులు సీఎంను కోరారని, వారు సూచించిన మార్పులకు సీఎం సూచన ప్రాయంగా అంగీకరించారన్నారు. హైదరాబాద్ నగరంలో నోటరీ ప్రాపర్టీల అంశంలోనూ త్వరలో పూర్తి స్థాయి మార్గదర్శకాలు వస్తాయని, 58, 59 జీవోల ద్వారా కూడా పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ రకాల కార్యక్రమాల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పట్టాల రెగ్యులరైజేషన్, నోటరీ ఆస్తుల అంశం వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నియోజకవర్గంలో కనీసం 15 నుంచి 20వేల మందికి లబ్ధి కలిగిందన్నారు. హైదరాబాద్లో నిర్మాణం చేస్తున్న లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రభుత్వానికి రూ.9100 కోట్ల ఖర్చయిందని.. కానీ వాటి మార్కెట్ విలువ దాదాపు రూ.50 వేల కోట్ల పైనే ఉంటుందన్నారు.



# జిల్లాకో మెడికల్ కాలేజీల ఘనత తెలంగాణదే

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): 15న జరిగే మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు మంత్రి కేటీఆర్. 15వ తేదీన ఏకకాలంలో 9 జిల్లాల్లో మెడికల్ కాలేజీ ల ప్రారంభంపై ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. 15వ తేదీన జరిగే మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. 20,000 మందికి తగ్గకుండా ర్యాలీ నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆదేశించారు. దేశంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ అని, 50 ఏళ్ల కాంగ్రెస్ జమానాలో తెలంగాణకు దక్కింది కేవలం రెండు మెడికల్ కాలేజీలే అని ఆయన అన్నారు. 157 మెడికల్ కాలేజీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చింది శూన్యమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఆహార ఉత్పత్తిలోనే కాదు దేశ ఆరోగ్యానికి కీలకమైన డాక్టర్ల ఉత్పత్తిలోనూ అగ్ర స్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నదని, ఈ దశ ఈనెల 15వ తేదీన 9 మెడికల్ కాలేజీలను ఏకకాలంలో ప్రారంభం చేసి చరిత్ర సష్టించనున్నదన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ని ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలువనున్నదని, రాష్ట్రంలోని జనగామ, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల, అసిఫాబాద్, భూపాలపల్లి, వికారాబాద్, ఖమ్మం జిల్లాలలో నూతన మెడికల్ కాలేజీలను ఈనెల 15వ తేదీన ప్రారంభించుకోబోతున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ఒక మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో పాల్గొనే అవకాశం ఉందని, దీంతో పాటు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కామారెడ్డి లో పాల్గొననున్నారని తెలిపారు. ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు ద్వారా ఆ జిల్లా పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల ప్రజలకు, జిల్లా ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. కాబట్టి ఆయా జిల్లాల పరిధిలో ఉన్న శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు 15వ తేదీన జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలి. మెడికల్ కాలేజీ ప్రారంభం వలన కలిగే ప్రయోజనాలను ప్రజల్లో రిజిస్టర్ అయ్యేవిధంగా ఈ కార్యక్రమంలో భారీగా పెద్ద ఎత్తున యువతను, విద్యార్థులను భాగస్వాములను చేయాలి. మెడికల్ కాలేజీ ఏర్పాటు వలన కేవలం విద్యార్థులకే ప్రయోజనం కాకుండా దానికి అనుబంధంగా ఉండే హాస్పిటల్ వలన ప్రజలకు అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతాయి. మెడికల్ కాలేజీల ఏర్పాటు విషయంలో కాంగ్రెస్, బిజెపిల వైఫల్యాన్ని ప్రజలకు వివరించాలి. రెండు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ మెడికల్ కాలేజీల విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం చేసిన విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకుపోవాలి.' అని మంత్రి కేటీఆర్ అన్నారు.

## భారత్ పర్యటన నాకు ప్రత్యేకం

- ప్రత్యేక విమానంలో చేరుకున్న రుషి సునాక్
- ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : భారత పర్యటన తనకు చాలా ప్రత్యేకమని భారత మూలాలున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. ఢిల్లీలో జరగబోతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం కోసం తన భార్య అక్షతా మూర్తితో కలిసి రిషి సునాక్ భారత్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శుక్రవారం ఢిల్లీలో దిగారు. ఆయనకు కేంద్ర మంత్రి అశ్వినీ చౌబే స్వాగతం పలికారు. భారత్‌కు వచ్చే ముందు బ్రిటన్‌లో మీడియాతో సునాక్ మాట్లాడుతూ.. భారత్‌కు వెళ్లడం తనకు చాలా ప్రత్యేకమని చెప్పారు. 'జీ20 లీడర్స్ సమ్మిట్ కోసం ఢిల్లీ పర్యటన నాకు చాలా ప్రత్యేకమైనది. నన్ను భారతదేశపు అల్లుడిగా పేర్కొంటున్నారు. ఆప్యాయతతోనే నన్ను అలా పిలుస్తున్నారని నేను ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిషి భార్య అక్షతా మూర్తి.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి, సుధామూర్తి కుమార్తె అన్న విషయం తెలిసిందే. దీంతో రిషిని అందరూ 'భారత అల్లుడు' అంటూ సంబోధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ విధంగా స్పందించారు. మరోవైపు బ్రిటన్ ప్రధాని హోదాలో రిషి తొలిసారి ఇండియాలో అడుగు పెట్టారు. రిషికి ఢిల్లీలోని షాంగ్రిలా హోటల్‌లో బస ఏర్పాట్లు చేశారు. జీ20 సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీతో రిషి సునాక్ సమావేశం కానున్నారు. ఇకపోతే దేశ రాజధాని నగరం ఢిల్లీలో జీ20 సందడి నెలకొంది. భారత్ అధ్యక్షత వహిస్తున్న ఈ సమావేశం ఢిల్లీలోని భారత మండపంలో 9,10 తేదీల్లో జరగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హా పలు దేశాల అధ్యక్షులు, ప్రధానులు స్వయంగా హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలువురు ఢిల్లీ చేరుకున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా కూడా ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. అతిథుల రాకతో రాజధాని నగరం సందడిగా మారింది.

## హోంగార్డు ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

- ఐదు నెలలుగా హోంగార్డులకు జీతాల్లేవు
- హోంగార్డును బానిసలుగా చూస్తున్నారు
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): హోంగార్డు రవీందర్ ఆత్మహత్యనేపథ్యంలో రాష్ట్ర డీజీపీని కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఉదయం కలిశారు. అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... డీజీపీని కలిసి రెండు అంశాలను చర్చించామని తెలిపారు. హోంగార్డు రవీందర్ జీతాలు రాక ఆత్మహత్యపై డీజీపీ దృష్టికి తెచ్చామని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ చేసిన హత్య అని ఆరోపించారు. కేసీఆర్‌పై హత్యా నేరం కింద క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. హోంగార్డులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. రాష్ట్రం దివాళా తీయడానికి కారణం కేసీఆర్ అవినీతి అని విరుచుకుపడ్డారు. కాంట్రాక్టర్లు, కమీషన్లు ఇచ్చే వారికే బిల్లులు ఇస్తున్నారన్నారు. రవీందర్ పిల్లల చదువుల ఖర్చు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డీజీపీని కోరామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. మరోవైపు సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో హోంగార్డుల పరిస్థితి బాండెడ్ లేబర్ల కంటే అధ్వానంగా ఉందని రేవంత్ అన్నారు. రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే హోంగార్డులు ఎలా బతకాలని లేఖలో ప్రశ్నించారు. హోంగార్డు రవీందర్ ను ఉన్నతాధికారులు వేధించారన్నారు. రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోగా అధికారులు, తోటి సిబ్బంది వేధింపులతో హోంగార్డు రవీందర్ అత్మహత్యకు పాల్పడటం విషాదాన్ని కలిగిచిందన్నారు. రవీందర్ భార్యాపిల్లలకు దిక్కెవరని రేవంత్ ప్రశ్నించారు. ఇంత జరిగినా ఏ ఒక్క మంత్రిగాని, అధికారిని స్పందిచకపోవడం మరింత దారుణం. రవీందర్‌ది ఆత్మహత్య కాదని... ప్రభుత్వం చేసిన హత్య అని పేర్కొన్నారు. 2017లో హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మోసం చేశారని రేవంత్ విమర్శించారు

## రవీందర్ ఆత్మహత్య దురదృష్ణకరం

- హోంగార్డు వ్యవస్థలో నిత్య బానిసత్వం
- దీనికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత: కిషన్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):హోంగార్డు రవీందర్ ఆత్మహత్యకు యత్నించడం బాధాకరమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇది ప్రభుత్వ హత్య అన్నారు. జీతాలు చెల్లించకుండా వేధించడం దారుణమన్నారు. హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోందని విమర్శించారు. హోంగార్డు వ్యవస్థలో శ్రమదోపిడీ జరుగుతోందని.. ప్రతికూల పరిస్థితుల్లో వారు విధులు నిర్వర్తిస్తున్నారని వెల్లడిం చారు. హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలన్నారు. బందోబస్తు సమయాల్లో ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని కోరారు. హోంగార్డుల హక్కుల సాధనకోసం తాను ముందుంటానని హామీ ఇచ్చారు. గతంలో శాసనసభలో తాను ప్రశ్నిస్తే.. హోంగార్డులకు ఉద్యోగ, ఆరోగ్య, సామాజిక భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అలా చెప్పి ఐదున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదన్నారు. రవీందర్ ప్రాణాలు కాపాడాలని అందుకు నేను కృషి చేస్తానని చెప్పారు. రవీందర్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హోంగార్డు కుటుంబ సభ్యులు జీతాలు లేక రోడ్డున పడుతున్నారు. హోంగార్డులు 16 గంటలు పనిచేస్తున్నారు. హోంగార్డు వ్యవస్థలో శ్రమ దోపిడి జరుగుతోంది. హోంగార్డులకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో హోంగార్డులు పనిచేస్తున్నారు. హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోంది. పోలీస్ వ్యవస్థలో సైతం హోంగార్డులకు అవమానం జరుగుతోందని పేర్కొన్నారు.

# హోంగార్డ్ రవీందర్ కన్నుమూత








హైదరాబాద్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): ఆత్మహత్యాయత్నం చేసుకొని అపోలో డీఆర్డీఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హోంగార్డు రవీందర్ శుక్రవారం ఉదయం మృతి చెందారు. 70శాతానికి పైగా కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. అయితే ఉన్నతాధికారుల వేధింపులు వల్లే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు మరణ వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఈక్రమంలోనే పోస్టుమార్టం నిమిత్తం రవీందర్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. హోమ్ గార్డు రవీందర్ మృతితో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోమ్ గార్డులకు అధికారుల వార్నింగ్ ఇచ్చారు. హోమ్ గార్డులు అందరూ డ్యూటీలో తప్పనిసరిగా ఉండాలని సూచించారు. డ్యూటీలో లేని హోమ్ గార్డులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లోనే ఉండాలని చెప్పారు. వీరంతా అందుబాటులో ఉండేలా ఇన్స్పెక్ట ర్లు చర్యలు తీసుకోవాలని.. లా అండ్ ఆర్డర్‌లో పనిచేసే వారు సమ్మెకు పూనుకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. హోంగార్డు రవీందర్ చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. గత రెండు నెలల నుంచి రవీందర్‌కు జీతాలు రావడం లేదు. ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడడంతో పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి జీతం గురించి, ఆర్థిక పరిస్థితి గురించి వివరించాడు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన రవీందర్ గోషామహల్‌లోని హోంగార్డుల హెడ్ ఆఫీస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి మంటలను ఆర్పివేశారు. రవీందర్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. రవీందర్‌కు 60 శాతానికి పైగా గాయాలు అయినట్లు వైద్యులు తెలిపారు. పరిస్థితి మరింత విషమించడంతో కాంచన్ బాగ్ లోని అపోలో డీఆర్డీఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఊపిరితిత్తులు దెబ్బతినడంతో వెంటిలేటర్ ద్వారా వైద్యులు కృత్రిమ శ్వాస అందించారు. పరిస్థితి మరింత విషమించడంతో శుక్రవారం ఉదయం అతడు మృతి చెందాడు. ఈ క్రమంలో హోంగార్డులెవరు రవీందర్ కుటుంబానికి మద్దతుగా ఆందోళనకు వెళ్లకుండా పోలీసలు చర్యలు తీసుకుంటున్నారు. హోంగార్డులందరూ డ్యూటీలో ఉండేలా చూసుకోవాలని సీఐలకు ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారు. డ్యూటీలో లేని హోంగార్డులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో ఉండాలని ఆదేశించారు. హోంగార్డులు అందరూ అందుబాటులో ఉండేలా ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లా అండ్ ఆర్డర్‌లో పనిచేసే వారు సమ్మెకు పూనుకుంటే విధులనుంచి బహిష్కరణకు గురవుతారని.. ఎవరైనా విధులకు రాకుండా ఉంటే వాళ్లను తొలగించాల్సి వస్తుందని పోలీసు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హోంగార్డు రవీందర్ మృతిపై ఆయన భార్య సంధ్య సంచలన ఆరోపణలు చేశారు. తన భర్తపై ఏఎస్సై నర్సింగరావు, కానిస్టేబుల్ చందు పెట్రోల్ పోసి తగలబెట్టారని ఆమె ఆరోపించారు. ఘటనకు సంబంధించిన సీసీ పుటేజ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రవీందర్ ఫోన్‌ను అన్ లాక్ చేసి డేటా డిలీట్ చేశారని సంధ్య తెలిపారు. నర్సింగరావు, కానిస్టేబుల్ చందులను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. తన భర్తతో మాట్లాడాకే చంపేశారని.. ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేయాలని సంధ్య డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఉస్మానియా ఆస్పత్రి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఆత్మహత్యాయత్నం చేసి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన హోంగార్డు రవీందర్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీలో ఉంచారు. మరోవైపు.. హోంగార్డు రవీందర్ భార్య సంధ్య.. తన పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. తన భర్తను ఆత్మహత్య కాదని.. ఉన్నతాధికారులు చేసిన హత్య అని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. వేధించి, ఆత్మహత్య చేసుకునేలా చేశారంటూ కన్నీరుమున్నీరయ్యారు. తన భర్త ఫోన్‌ను తీసుకున్న పోలీసులు.. అందులోని డాటా మొత్తం డిలీట్ చేశారని సంధ్య చెప్తున్నారు. ఇందులో హోంగార్డ్ ఆఫీసర్ హైమద్ పాత్ర కూడా ఉందని ఆరోపిస్తున్నారు. ప్రీప్లాన్డ్‌గా తన భర్తను చంపారని అంటున్నారామె. రవీందర్ కుమారుడు కూడా తన తండ్రి మృతికి ఏఎస్సై నర్సింగ్‌రావు, కానిస్టేబుల్ చందూనే కారణమని చెప్తున్నాడు. మరోవైపు హోంగార్డు రవీందర్ మృతికి నిరసనగా.. హోంగార్డుల జేఏసీ ఆందోళనకు పిలుపు నిచ్చింది. ఆయన కుటుంబానికి మద్దతుగా నిలవాలని నిర్ణయించింది. హోంగార్డులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేయబోతున్నారు. రవీందర్ మృతదేహంతో సచివాలయానికి వెళ్లాలని కూడా ప్లాన్ చేస్తున్నారు. కుటుంబసభ్యుల ఆందోళనతో ఉస్మానియా ఆస్పత్రి దగ్గర ఉద్రిక్తత కనిపిస్తోంది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉస్మానియా ఆస్పత్రి దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు హోంగార్డులు ఆందోళనకు దిగకుండా... ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. హోంగార్డులు అందరూ విధుల్లోనే ఉండాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. విధులకు హాజరుకాకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. అంతేకాదు.. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల బాధ్యతలను ఎస్సైలకు అప్పగించారు. హోంగార్డులు అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని హుకుం జారీ చేశారు. విధులు కేటాయించని వారంతా పోలీస్ స్టేషన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నా భర్తపై వాళ్లిద్దరూ పెట్రోల్ పోసి తగులబెట్టారు: హోంగార్డు భార్య

తన భర్త 17 ఏళ్లుగా నిబద్ధతతో విధులు నిర్వహించారని మృతిచెందిన హోంగార్డు రవీందర్ భార్య సంధ్య అన్నారు. రవీందర్‌పై ఏస్ఐ నర్సింగ్రావు, కానిస్టేబుల్ చందు పెట్రోల్ పోసి తగులబెట్టారని ఆమె ఆరోపించారు. దీనికి సంబంధించిన సీసీ పుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రవీందర్ ఫోన్ను అన్లాక్ చేసి డేటా డిలీట్ చేశారని.. ఇప్పటి వరకూ వాళ్లిద్దరినీ ఎందుకు అరెస్ట్ చేయలేదని సంధ్య నిలదీశారు. తన భర్తతో తాను మాట్లాడిన తర్వాతే చంపేశారని ఆరోపించారు. రవీందర్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

రవీందర్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని..



అతడిని హత్య చేశారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. సంధ్యతో పాటు కుటుంబసభ్యులు ఉదయం 9 గంటల నుంచి ఉస్మానియా ఆస్పత్రి ఓపి విభాగం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్నారు. రవీందర్ భార్య ఆందోళనకు మరికొందరు హోంగార్డులు మద్దతు తెలిపారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సంధ్యతో చర్చించారు. ఉస్మానియాలో అత్యవసర వైద్య సేవలకు వచ్చేవారికి ఇబ్బంది ఎదురవుతోందని.. ఆందోళన విరమించాలని సీఐ కోరినా ఆమె వెనక్కి తగ్గలేదు. రవీంద్ప పెట్రోల్ పోసి తగులబెట్టారని.. ఆ సీసీ ఫుటేజీ బయటపెట్టాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఆందోళన విరమించబోమని తేల్చి చెప్పారు.

## హోంగార్డు మృతి నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు

హోంగార్డు మృతి నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హోంగార్డుల విషయంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. హోంగార్డులెవరూ రవీందర్ కుటుంబానికి మద్దతుగా వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. హోంగార్డులు డ్యూటీలో ఉండేలా చూసుకోవాలని సీఐలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. డ్యూటీలో లేని హోంగార్డులో తప్పనిసరిగా పీఎస్లో ఉండాలని సూచించారు. ఎవరైనా విధులకు రాకపోతే వాళ్లను తొలగించాల్సి వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం.

## హోంగార్డు కుటుంబానికి రూ.50లక్షల పరిహారమివ్వాలి: కూనంనేని



హైదరాబాద్: హోంగార్డులను పోలీసు అధికారులు పని మనుషుల్లా వాడుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. హోంగార్డు రవీందర్ ఆత్మహత్య చేసుకోలేదని.. ప్రభుత్వమే హత్య చేసిందన్నారు. హైదరాబాద్లో మీడియాతో కూనంనేని మాట్లాడారు. హోంగార్డులను ప్రభుత్వం రెగ్యులర్ చేసి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రవీందర్ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. అతడి భార్య సంధ్యకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## హోంగార్డు రవీందర్ మృతికి కారకులను శిక్షించాలి

- తెలంగాణ హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: హోంగార్డు రవీందర్ మృతికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలని కోరుతూ హోంగార్డు జేఏసీ ఆధ్వరంలో శుక్రవారంనాడు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. హోంగార్డు జేఏసీ నేతలను ఎక్కడికక్కడే అదుపులోకి తీసుకుంటున్నారని కూడ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంగార్డు రవీందర్ మృతికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడా.. ఎవరైనా ఆయనపై పెట్రోల్ పోసి నిప్పంటించారా అనే విషయమై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఈ విషయమై షాహినాయత్ పోలీస్ స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేశారు. కానిస్టేబుల్ చంద్, ఎఎస్ఐ నర్సింగరావుపై పోలీసులు కేసు నమోదు చేశారు.



# విరాట్ అద్భుతాలు చేస్తాడని ఆశిస్తున్నా

భారత్లో జరుగనున్న వన్డే ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అద్భుతాలు చేస్తాడని దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. ప్రస్తుత తరంలో కోహ్లీనే మేటి ఆటగాడని గతంలోనే పలుమార్లు బల్లగుద్ది చెప్పిన ఏబీడీ.. తన నమ్మకాన్ని కోహ్లీ నిలబెడ తాడని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరఫున చాన్నాళ్ల పాటు కలిసి ఆడిన వీరిద్దరి మధ్య చక్కటి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం కూడా.. ఏబీడీ.. కోహ్లీతో అనుబంధం కొనసాగిస్తూనే ఉన్నాడు. వన్డే వరల్డ్ కప్ ప్రారంభానికి నిండా నెల రోజులు కూడా లేని సమయంలో ఏబీడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మెగాటోర్నీలో కోహ్లీ ఆట చూసేందుకు చాలా ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా. అతడి విన్యాసాలు చూసేందుకు ఆగలేకపోతున్నా. భారత్ తరఫున అతడు ప్రత్యే కమైన ప్రదర్శన చేస్తాడనే నమ్మకం ఉంది' అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వచ్చే నెల 5 నుంచి వరల్డ్ కప్ ప్రారంభం కానుండగా.. తొలి పోరులో గత ఫైనలిస్టు ఇంగ్లండ్, న్యూజి లాండ్ తలపడనున్నాయి. చివరి సారిగా భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్లో మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలోని భారత జట్టు టైటిల్ గెలుచుకోగా.. మరోసారి సొంతగడ్డపై జరుగనున్న టోర్నీలో కప్పు కొట్టి మూడో టైటిల్ ఖాతాలో వేసుకోవాలని టీమ్‌ఇండియా తహతహలాడుతున్నది. వరల్డ్ కప్‌లో భాగంగా అక్టోబర్ 8న చెన్నై వేదికగా తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.


# కోహ్లీతో ఆ విషయాలే మాట్లాడతా



భారత జట్టు మూలస్తంభాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మధ్య పొరపొచ్చులు ఉన్నాయనే వార్తలు అప్పుడప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉంటాయి. గ్రౌండ్ బయట జరిగే విషయాలను పెద్దగా పట్టించుకోమని ఈ ఇద్దరు గతంలో ఎన్నో సార్లు చెప్పినా.. ప్రతిసారి కోహ్లీ, రోహిత్ మధ్య విబేధాలు అనే పుకార్లు పుట్టు కొస్తూనే ఉంటాయి. ఈ క్రమంలోనే వన్డే ప్రపంచ కప్ సమీపిస్తున్న నేపథ్యంలో కోహ్లీతో తన బంధం గురించి కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు వెల్లడిం చాడు. విరాట్‌తో ఎలాంటి విషయాల గురించి చర్చిస్తాడో వాటిని హిట్మ్యాన్ వెల్ల డించాడు. దీంతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై కూడా రోహిత్ ప్రశంస లు కురిపించాడు. ఆటగాళ్ల మధ్య కమ్యూ నికేషన్ గ్యాప్ రాకుండా చూసుకోవడంలో మిస్టర్ డిపెండబుల్ది కీలక పాత్ర అని హిట్‌మ్యాన్ పేర్కొ న్నాడు.'నేను కోహ్లీ కలిసి క్రీజులో ఉన్నప్పుడు సాధా రణంగా ఎవరు బౌలింగ్ చేస్తున్నారు. వాళ్లను ఎలా ఎదుర్కోవాలి. వాళ్ల బలహీన తలేంటి.. ఎటువైపు షాట్లు ఆడితే సులువుగా పరుగులు వస్తాయి అనే విషయాలు ఎక్కువగా మాట్లాడుకుంటాం. ఇక మ్యాచ్ బయట అయితే.. త్వరలో ఆడనున్న సిరీస్లు ఏవి, అందులో ప్రమాదకర ప్లేయర్లు ఎవరు.. వాళ్లపై కన్నేసి ఉంచడం ఇలాంటివి చర్చించుకుంటాం' అని రోహిత్ వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్లో అపార అనుభవం ఉన్న రాహుల్ ద్రవిడ్ గురించి మాట్లాడేంత పెద్ద వాడిని కాదన్న రోహిత్.. 'రాహుల్ ద్రవిడ్ భాయ్ విషయానికి వస్తే.. ఆయనపై నాకు చాలా గౌరవం ఉంది. ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ ఎవరితోనూ కమ్యూనికేషన్ గ్యాప్ ఉండటం ద్రవిడ్కు ఇష్టం ఉండదు. విషయం ఏదైనా సంబంధిత వ్యక్తం ముందే చెప్పేస్తాడు. దీంతో అందరూ కలివిడిగా ఉంటారు' అని అన్నాడు.

## ఆగస్టు నెల 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు

### రేసులో ఇద్దరు పాక్ క్రికెటర్లు







అంతర్జాతీయ క్రికెట్ మండలి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు ఆగస్టు నెల నామినీస్ పేర్లను వెల్లడించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డు కోసం ఇద్దరు పాకిస్థాన్ క్రికెటర్లు పోటీ పడుతు న్నారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజాం, ఆల్రౌండర్ షాదాబ్ ఖాన్ నామినీస్ దక్కించుకున్నారు. వెస్టిండీస్ విధ్వంసక ఆటగాడు నికోలస్ పూరన్ కూడా ఈసారి రేసులో నిలిచాడు. అఫ్గనిస్థాన్తో జరిగిన మూడు వన్డేల సిరీస్లో బాబర్, షాదాబ్ అద్భుతంగా రాణించారు. మహిళల విభాగంలో ఆగస్టు నెలకు గానూ ఈ అవార్డు కోసం ముగ్గురు ఆల్రౌండర్ల మధ్య పోటీ నెలకొంది. మలేషియా నుంచి తొలిసారిగా ఓ క్రికెటర్ ఈ అవార్డు బరిలో నిలిచింది. ఆమె పేరు ఐన్నా అమిజాహ్ హాషీం. అయితే.. ఆమెకు ఐర్లాండ్ ఆల్రౌండర్ అరెలే కెల్లె, నెదర్లాండ్స్ ఆల్రౌండర్ ఇరిస్ జ్విల్లింగ్‌లు గట్టి పోటీదారులుగా మారారు. అయితే.. మాజీ క్రికెటర్లు, అభిమానుల ఓట్ల ఆధారంగా ప్లేయర్ ఆఫ్ ది మంత్ విజేతను నిర్ణయిస్తారు.

## గ్రాండ్‌స్లామ్‌లో 25వ విజయం..

### టెన్నిస్ దిగ్గజం సరసన అమెరికా టీనేజర్



యూఎస్ ఓపెన్‌లో దుమ్ము రేపుతున్న అమెరికా టీనేజర్ కొకో గాఫ్ అరుదైన ఫీట్ సాధించింది. మహిళల టెన్నిస్లో దిగ్గజం సెరెనా విలియమ్స్ సరసన నిలిచింది. నిన్న జరిగిన సెమీ ఫైనల్లో చెక్ రిపబ్లిక్కు చెందిన కరోలినా మునిచ్‌ను గాఫ్ చిత్తుగా ఓడించింది. ఈ రెండేళ్లలో ఆమెకు ఇది 25 గ్రాండ్స్లామ్ విజయం. దాంతో, సెరెనా తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అమెరికా క్రీడాకారిణిగా గాఫ్ రికార్డు సృష్టించింది. ఈ సీజన్లో అదరగొడుతున్న గాఫ్ యూఎస్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది. నిన్న హోరాహోరీగా జరిగిన సెమీ ఫైనల్లో గాఫ్ 6-4, 7-5తో ముచోవపై గెలుపొందింది. ఈ టీనేజ్ సంచలనానికి ఇది రెండో గ్లాండ్ స్లామ్ ఫైనల్ కావడం విశేషం. నిరుడు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఇగా స్వియటెక్ చేతిలో గాఫ్ ఓడిపోయింది. దాంతో, ఈసారి ఎలాగైనా గ్రాండ్ స్లామ్ చాంపియన్గా నిలవాలనే పట్టుదలతో ఉన్న ఆమె వరల్ నంబర్ 1 అరినా సబలెంకతో తలపడనుంది. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీ గెలిచిన సబలెంక సెమీ ఫైనల్లో మడిసన్ కీస్‌ను ఓడించి ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్. దాంతో, ఈసారి చాంపియన్‌గా ఎవరు నిలుస్తారు? అనే ఆసక్తి నెలకొంది. యూఎస్ ఓపెన్లో సబలెంక అనూహ్యంగా అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 16వ రౌండ్లో స్వియటెక్ ఓటమితో నంబర్ 1 ర్యాంక్ కోల్పోయింది. దాంతో, రెండో సీడ్గా ఉన్న సబలెంక నంబర్ 1 ర్యాంక్‌కు ఎగబాకింది.

# బిజీ బిజీగా..

మనం సినిమా
manamcinema




నాలుగు పదుల వయసులో అడుగుపెట్టినప్పటికీ కూడా ఎప్పటికప్పుడు డైటింగ్, ఫిట్‌నెస్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటూ యంగ్‌గా కనపడుతున్నారు త్రిష. తొలిసారిగా నీ మనసు నాకు తెలుసు మూవీ ద్వారా కొన్నేళ్ల క్రితం టాలీవుడ్‌కి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన త్రిష అక్కడి నుండి వరుసగా అవకాశాలతో అనేక బ్లాక్ బస్టర్ సక్సెస్‌లతో తెలుగు ఆడియన్స్‌ని ఆకట్టుకుంటూ కొనసాగారు. కాగా ఇటీవల మాత్రం ఆమెకు పెద్దగా అవకాశాలు లేవు. అయితే ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే, తాజాగా ఆమె వరుస బడా మూవీ ఆఫర్లని అందిపుచ్చుకున్నారు. ముందుగా ఇళయదళపతి విజయ్ హీరోగా లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తున్న లియోలో ఆమె హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలానే తలా అజిత్ కుమార్ 62వ మూవీ, ధనుష్ 50వ మూవీ, మణిరత్నం తో తదుపరి కమల్ హాసన్ చేయనున్న మూవీస్‌తో పాటు సాతురంగ వెట్టై 2లో కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. మొత్తంగా ప్రస్తుతం ఆమె చేతిలో ఐదు సినిమాలు ఉన్నాయి. అవి కనుక సక్సెస్ అయితే హీరోయిన్‌గా త్రిషకు మరింత క్రేజ్, అవకాశాలు పెరగడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు.

## పుష్ప - 2 సెట్ పిక్ షేర్ చేసిన రష్మిక

టాలీవుడ్ నటుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్ గా సుకుమార్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియన్ మూవీ పుష్ప 2. మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న ఈ మూవీ పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న నార్మల్ ఆడియన్స్ లో కూడా భారీ స్థాయి అంచనాలు ఉన్నాయి. ఇటీవల పుష్ప 1 మూవీ లో తన అద్భుత నటనకు గాను నేషనల్ అవార్డు సొంతం చేసుకున్న అల్లు అర్జున్, పుష్ప 2 లో మరింత అద్భుతంగా నటిస్తున్నట్లు చెప్తోంది యూనిట్. అలానే దర్శకుడు సుకుమార్ కూడా మూవీని గ్రాండ్ లెవెల్లో తీస్తున్నారట. అయితే విషయం ఏమిటంటే, ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క సెట్స్ నుండి తాజాగా హీరోయిన్ రష్మిక తన ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక పిక్ ని షేర్ చేసారు. కాగా ఆమె షేర్ చేసిన హౌస్ ఇన్నర్ సెట్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీలైనంత త్వరలో షూటింగ్ మొత్తం పూర్తి చేసి పుష్ప 2 మూవీని వచ్చే ఏడాది సమ్మర్ బరిలో నిలిపేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# వాయిదా పడిన చంద్రముఖి 2?




పి.వాసు దర్శకత్వంలో రాఘవ లారెన్స్ మరియు కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ కామెడీ ఎంటర్టైనర్ చంద్రముఖి 2 వచ్చే శుక్రవారం థియేటర్లలో రిలీజ్ కానుంది. అయితే చంద్రముఖి 2 చిత్రం సెప్టెంబర్ 15, 2023న ముందుగా అనుకున్న తేదీలో రిలీజ్ అయ్యే అవకాశాలు లేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో బలమైన బజ్ ఉంది. ఈ చిత్రం 2 వారాల తర్వాత, సరిగ్గా సెప్టెంబర్ 28, 2023న విడుదల చేయడానికి రీ షెడ్యూల్ చేయబడినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క విజువల్ ఎఫెక్ట్లను మెరుగుపరచడానికి ప్రొడక్షన్ టీమ్‌కి, స్టూడియోకి ఎక్కువ సమయం అవసరమని తెలుస్తోంది. ఇదే న్యూస్ వైరల్ అవుతోంది. ఈ చిత్రం వాయిదా పడటం వల్ల, విశాల్ నటించిన మార్క్ ఆంటోనీ చిత్రానికి ప్లస్ అయ్యే అవకాశం ఉంది. చంద్రముఖి 2 సెప్టెంబర్ 28న అనేక ఇతర చిత్రాలతో గట్టి పోటీని ఎదుర్కోవచ్చు. అయితే దీనిపై ప్రొడక్షన్ టీమ్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో రాధికా శరత్ కుమార్, లక్ష్మీ మీనన్, రావు రమేష్ మరియు మహిమా నంబియార్ వంటి ప్రముఖ నటీనటులు ఉన్నారు. ఈ చిత్రానికి ఎమ్ఎమ్ కీరవాణి సంగీతం అందించారు. లైకా ప్రొడక్షన్స్ భారీ స్థాయిలో నిర్మించింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.